12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు
విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టీ. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 2 సంచిక : 54 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు బుధవారం 28 అక్టోబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :2 ISSUE :54 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE WED 28 OCTOBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

“ఈ రెండేళ్లు ఓపిక పట్టండి.. వచ్చేది జగన్ 2.0” అని పార్టీ శ్రేణులకు వైసీపీ అధినేత జగన్ పిలుపునిచ్చారు. పులివెందులలోని తన క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన ఆయన... అధికార కూటమిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పులివెందుల నుంచి మొదలయ్యే ధ్వని రాష్ట్రమంతా వినిపించాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని తుడిచిపెట్టేస్తామని ధీమా వ్యక్తం చేశారు.





# తిరగబడండి.. మీ అన్న మీకు తోడుగా ఉంటాడు

## పులివెందల నుంచి ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలి

### వైయస్ జగన్ పిలుపు

- ఈ రెండేళ్లు ఓపిక పడితే వచ్చేది జగన్ 2.0 అన్న జగన్
- అన్యాయం చేసిన అధికారులను వడ్డీతో సహా చెల్లించేలా చేస్తామని హెచ్చరిక
- పులివెందులలో కార్యకర్తలపై చేయి వేస్తే తనపై వేసినట్లేనని స్పష్టీకరణ

“మా టైమ్ వచ్చినప్పుడు, చట్టాన్ని అతిక్రమించి అన్యాయం చేసిన ఏ అధికారినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు. వారు సర్వీసులో ఉన్నా, ఒకవేళ రిటైర్ అయిపోయినా సరే.. ఎక్కడున్నా తీసుకొచ్చి చట్టం ముందు నిలబెట్టి చర్యలు తీసుకుంటాం. వడ్డీతో సహా చెల్లించేలా చేస్తాం” అని తీవ్రంగా హెచ్చరించారు. పులివెందులలో తమ కార్యకర్తలపై చేయి వేస్తే, తనపై చేయి వేసినట్లేనని ఆయన స్పష్టం చేశారు. “మన హక్కులు మనమే కాపాడుకోవాలి. తిరగబడండి” అని పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో అధికార కూటమి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. “ఎన్నికల్లో 50 శాతం సీట్లలో పోటీ చేస్తున్నది మా అక్కచెల్లెమ్మలే. వారి నామినేషన్లను నడిరోడ్డుపై అడ్డుకుంటున్నారు. అక్కచెల్లెమ్మల చీరలు చించి దాడులు చేశారు. ఇలా చేయడానికి మీకు సిగ్గుందా? వైసీపీ హయాంలోనే మహిళలకు నిజమైన న్యాయం జరిగింది. ఇప్పుడు చంద్రబాబు చేస్తున్న పనులకు ఆయనే సిగ్గుతో తలదించుకోవాలి” అని మండిపడ్డారు. నామినేషన్ల ప్రక్రియలో అడుగడుగునా అక్రమాలు జరిగాయని జగన్ ఆరోపించారు. “కూటమి నేతలే 17 మున్సిపాలిటీలు ఏకగ్రీవమని ప్రకటించుకున్నారు. నా సొంత నియోజకవర్గమైన పులివెందులలోనే కేవలం 20 వార్డుల్లో నామినేషన్లు వేయగలిగాం. 7 జడ్పీటీసీ స్థానాలకు గాను 4 చోట్ల మాత్రమే పోటీ జరుగుతోంది. స్క్రూటినీ పేరిట 2 మండలాల్లో మా నామినేషన్లను అన్యాయంగా తిరస్కరించారు” అని దుయ్యబట్టారు.కార్యకర్తలంతా ధైర్యంగా ఉండాలని, వారికి తాను అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ రోజున తాను స్వయంగా పులివెందులలోనే ఉంటానని ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపు ఖాయమని అన్నారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని... మీ అన్న మీకు తోడుగా ఉంటాడని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.



# కడప కార్పొరేషన్ నేతలతో వైయస్ జగన్ భేటీ

- కార్పొరేషన్ ఎన్నికలపై పార్టీ నేతలకు దిశానిర్దేశం
- నామినేషన్ల సందర్భంగా టీడీపీ దాడులు, బెదిరింపులపై ఆరా తీసిన మాజీ ముఖ్యమంత్రి
- ప్రజాస్వామ్యంలో దాడులు, బెదిరింపులకు తావులేదు: వైయస్ జగన్
- ఎన్ని దాడులు చేసినా ధైర్యంగా ఎన్నికల బరిలో నిలిచిన పార్టీ శ్రేణులకు అభినందనలు
- మేయర్ అభ్యర్థి బండి దీప్తిరెడ్డి గెలుపునకు సమష్టిగా కృషి చేయాలని పిలుపు

- మిగతా 2లో

# లిటిగేషన్లే ఆ పార్టీ రాజకీయం..

## మా రెండున్నరేళ్ల కష్టాన్ని గుర్తించండి

- లిటిగేషన్లతో స్థానిక ఎన్నికలు ఆపాలని గొడ్డలి పార్టీ చూస్తోందన్న చంద్రబాబు
- ఎన్నికలు ఆపేందుకు ఏకంగా 62 పిటిషన్లు దాఖలు చేశారని ఆరోపణ
- హింసను వీడి వైసీపీ నేతలు జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపు
- ట్రిపుల్ ఇంజన్ సర్కారుతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ధీమా
- రెండున్నరేళ్ల పాలనను చూసి స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి



పెన్ పవర్ డెస్క్:న్యాయస్థానాల్లో పిటిషన్లు వేసి ప్రభుత్వ కార్యకలాపాలను అడ్డుకోవడమే ప్రధాన రాజకీయంగా పెట్టుకుని, లిటిగేషన్లతో రాష్ట్రాభివృద్ధిని నిరోధించడమే లక్ష్యంగా ‘గొడ్డలి పార్టీ’ పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడ్డుకోవడానికి ఆ పార్టీ చేయని ప్రయత్నం లేదని, అభివృద్ధిని సహించలేని తత్వంతో వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. వారి సిద్ధాంతం క్రిమినలైజేషన్, లిటిగేషన్, ఫేక్ ప్రాపగాండా అయితే.. తమ కూటమి సిద్ధాంతం సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అని ఆయన స్పష్టం చేశారు. రెండున్నరేళ్ల తమ కష్టాన్ని గుర్తించి, 2024 ఎన్నికల్లో ఇచ్చినట్లే, ఇప్పుడు

- మిగతా 2లో



# ఉత్తరాంధ్రపై అర్ణబ్ తుపాను పంజా

- మొదలైన తుపాను ప్రభావం.. విశాఖలో విరిగిపడుతున్న చెట్లు, ఉత్తరాంధ్రలో హై అలర్ట్
- విశాఖలో ఈదురుగాలులకు నేలకూలిన చెట్లు, బీచ్‌ల మూసివేత
- యానాం సమీపంలో రేపు తీరం దాటనున్న అతి తీవ్ర తుపాను
- కోస్తా జిల్లాల్లో స్కూళ్లకు సెలవులు, సహాయక కేంద్రాల ఏర్పాటు
- ప్రాణనష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ప్రభుత్వ ఆదేశాలు

- మిగతా 2లో

# ‘ప్రభుత్వం కళ్లముందే ఇదంతా..’

## ఔషధ ధరలపై సుప్రీం కీలక వ్యాఖ్యలు



పెన్ పవర్ డెస్క్:ఔషధాల ధరల్లో భారీ వ్యత్యాసాలపై సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసింది. మందుల తయారీదా రులు, ఆసుపత్రులు వసూలు చేస్తున్న ధరలకు, వాటిని కొనుగోలు చేసే ధరలకు మధ్య భారీ తేడా ఉండటంపై

- మిగతా 2లో



# మీరు 2.0 అంటే... మేం 10X చూపిస్తాం

## జగన్‌కు పవన్ కల్యాణ్ వార్నింగ్

- జగన్ బెదిరింపులకు ఎవరూ భయపడరన్న పవన్ కల్యాణ్
- రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్డీఏ కూటమి ఐక్యంగా ఉంటుందని వెల్లడి
- ప్రజల మధ్యకు వస్తే వారి మనోభావాలు అర్థమవుతాయని జగన్‌కు సూచన

పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్ వ్యాఖ్యలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో బదులిచ్చారు. వైసీపీ ‘2.0’ అంటూ బెదిరింపులకు దిగితే, ఎన్డీఏ కూటమి ‘10x’ అంటే ఏంటో చూపిస్తుందని ఆయన గట్టిగా హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో కలిసి ఏర్పాటు చేసిన ఎన్డీఏ మీడియా సమావేశంలో పవన్ ఈ వ్యాఖ్యలు చేశారు.జగన్ బెదిరింపులకు భయపడేవారు

- మిగతా 2లో



# సామాన్యులకు చంద్రబాబు సర్కారు భారీ ఊరట..

## తక్కువ ధరకే నిత్యావసరాలు

- సామాన్యులకు ఊరట కల్పించేలా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం
- రేషన్ షాపుల ద్వారా రూ.100కే కిలో కందిపప్పు సరఫరా
- లీటర్ పామాయిల్ రూ.125, కిలో గోధుమ పిండి రూ.25కు అందించేందుకు చర్యలు
- మొబైల్ వాహనాల్లో ‘ధరణి’ బ్రాండ్ బియ్యం విక్రయాలకు ఆదేశం
- ధరల నియంత్రణకు నెలకు రూ.100 కోట్ల భారం భరించేందుకు ప్రభుత్వం సిద్ధం

- మిగతా 2లో

# జర్నలిజానికి డేటా చట్టం ముప్పు..

## సుప్రీంకోర్టును ఆశ్రయించిన మీడియా సంస్థలు

- మిగతా 2లో





# గంటకు 145 కి.మీ. వేగంతో ఈదురుగాలులు..

## ఉప్పాడ వద్ద ఉగ్రరూపం దాల్చిన తుపాను

పెన్ పవర్ డెస్క్: అర్ణబ్ తుపాను ప్రభావంతో ఉప్పాడ తీరంలో సముద్రం బీభత్సం సృష్టిస్తోంది. సముద్రంలోని అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. బీచ్ రోడ్డు కోతకు గురైంది. ప్రస్తుతం గంటకు 145-155 కిలోమీటర్ల వేగంగా

- మిగతా 2లో



# ఇన్నేళ్లు ‘నా స్టోరీ’ వాళ్లు చెప్పారు.. ఇక నావంతు

పెన్ పవర్ డెస్క్:కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ తన జీవితంలోని అనుభవాలను పుస్తక రూపంలో పంచుకునేందుకు సిద్ధమయ్యారు.

- మిగతా 2లో

# నవంబర్ 1 నుంచి 1500కే లోకల్ ఫాస్టాగ్ వార్షిక పాస్

పెన్ పవర్ డెస్క్: టోల్ ప్లాజాకు సమీపంలో నివసించే వాహనదారులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. రాయితీతో కూడిన వార్షిక టోల్ పాస్‌ను తీసుకొచ్చింది. తరచూ టోల్‌ప్లాజా మీదుగా రాకపోకలు సాగించే వారి జేబులకు చిల్లు పడకుండా

- మిగతా 2లో



# కడప కార్పొరేషన్ నేతలతో శ్రీ వైయస్ జగన్ భేటీ

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రిద వైయస్ జగన్ పులివెందులలో కడప నగరపాలక సంస్థకు చెందిన పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. కడప కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో తాజా రాజకీయ పరిణామాలు, ఎన్నికల సన్నాహాలు, నామినేషన్ల సందర్భంగా చోటుచేసుకున్న ఘటనలపై సమీక్షించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. నామినేషన్ల దాఖలు సందర్భంగా టీడీపీ నేతలు, కార్యకర్తలు చేసిన దాడులు, బెదిరింపులపై శ్రీ వైయస్ జగన్ ఆరా తీశారు. ఆయా ఘటనలకు సంబంధించిన వివరాలను పార్టీ నేతలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రక్రియలో ఎదురైన ఆటంకాలు, పార్టీ అభ్యర్థులు ఎదుర్కొన్న ఇబ్బందులపై చర్చించారు. ఈ సందర్భంగా శ్రీ వైయస్ జగన్ మాట్లాడుతూ, అధికార బలంతో ప్రతిపక్షాలను అణచివేయాలని చూడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఎన్నికల్లో ప్రజల తీర్పే అంతిమమని, దాడులు, బెదిరింపులతో ప్రజాస్వామ్య ప్రక్రియను అడ్డుకోలేరని స్పష్టం చేశారు. నామినేషన్ల సందర్భంగా జరిగిన దాడులు, బెదిరింపులపై నిష్పక్షపాత విచారణ జరిపించాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్ని దాడులు చేసినా, ఎన్ని ఇబ్బందులు సృష్టించినా వెనక్కి తగ్గకుండా ధైర్యంగా పోరాడి ఎన్నికల బరిలో నిలిచిన పార్టీ నాయకులు, కార్యకర్తలను శ్రీ వైయస్ జగన్ అభినందించారు. పార్టీ శ్రేణులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, ఎలాంటి పరిస్థితుల్లోనూ సంయమనం కోల్పోకుండా ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడాలని సూచించారు. కడప కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ నేతలంతా ఐక్యంగా, సమన్వయంతో పనిచేయాలని శ్రీ వైయస్ జగన్ దిశానిర్దేశం చేశారు. మేయర్ అభ్యర్థి బండి దీప్తిరెడ్డి గెలుపునకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలంతా సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, అభ్యర్థులకు తగిన భద్రత కల్పించాలని శ్రీ వైయస్ జగన్ కోరారు. ఎన్నికల్లో పోటీ చేసే హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల నిర్వహణ అధికారులపై ఉందన్నారు. ఈ సమావేశంలో కడప ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, ఎమ్మెల్సీలు రామచంద్రారెడ్డి, రమేష్ యాదవ్, మేయర్ అభ్యర్థి బండి దీప్తిరెడ్డి, మాజీ మేయర్లు సురేష్‌బాబు, పాకా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడిటర్ వ్యూ

## గంటకు 145 కి.మీ. వేగంతో ఈదురుగాలులు..

- మొదటి పేజి తరువాయి

ఈదురుగాలులు వీస్తున్నాయి. ఈదురుగాలుల తీవ్రతకు బండరాళ్లు సైతం కొట్టుకుపోయాయి. జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. పల్లిపేట, రంగంపేట గ్రామాలు ముంపుబారిన పడ్డాయి. తుపాను నేపథ్యంలో కాకినాడ జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఉప్పాడ సముద్ర తీరప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. ప్రజల తరలింపునకు జిల్లా వ్యాప్తంగా 101 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. బాధితులను బస్సుల్లో పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని కాకినాడ జిల్లా కలెక్టర్ సూచించారు.

**భయపడుతున్న కోనసీమ ప్రజలు..**

కోనసీమ జిల్లాలో ఈదురు గాలులు భీకరంగా వీస్తున్నాయి. ఇళ్ల వద్ద తలుపులు తీసేందుకు సైతం కోనసీమ ప్రజలు భయపడుతున్నారు. వేలాదిగా కొబ్బరి చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగి ఉంటాయని అధికారుల అంచనా. యానాం నుంచి అంతర్వేది మధ్యలో తీరం దాటే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు మరింత అప్రమత్తమయ్యారు.

**తుపాను ల్యాండ్ ఫాల్ ప్రక్రియ ప్రారంభం**

యానాం వద్ద అర్నబ్ తుపాను ల్యాండ్ ఫాల్ ప్రక్రియ ప్రారంభమైంది. ప్రస్తుతం తుపాను తీరాన్ని తాకినట్లుగా అధికారులు సీఎంకు వివరించారు. తీవ్ర తుపాను గమనంపై ఎప్పటికప్పుడు అధికారుల నుంచి సీఎం చంద్రబాబు వివరాలు తెలుసుకుంటున్నారు. బుధవారం తెల్లవారుజామున 4 వరకు ల్యాండ్ ఫాల్ ప్రక్రియ పూర్తి అవుతుందని అధికారులు వివరించారు.

## జర్నలిజానికి డేటా చట్టం ముప్పు..

డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం, 2023లోని కీలక నిబంధనలు జర్నలిజం మనుగడకే ప్రమాదకరంగా మారాయంటూ దేశంలోని ప్రముఖ మీడియా సంస్థలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం, మంగళవారం కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. జర్నలిజానికి ప్రత్యేక మినహాయింపులు ఇవ్వకపోవడం వల్ల దర్యాప్తు కథనాలకు తీవ్ర ఆటంకం కలుగుతుందని, ప్రచురితమైన వార్తలను తొలగించాల్సి వస్తుందని, రహస్య సోర్సుల వివరాలు బయటపెట్టాల్సి వస్తుందని పిటిషనర్లు ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని 21 ప్రముఖ మీడియా సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్ (ఐఝూ) ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. కేంద్ర ప్రభుత్వ వాదన వినకుండా చట్టంపై మధ్యంతర స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. పౌరుల హక్కులు, మీడియా హక్కుల మధ్య సమతుల్యత సాధించాల్సిన అవసరం ఉందని సీజేఐ సూర్యకాంత్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. తదుపరి విచారణను నవంబర్ 17కు వాయిదా వేస్తూ, ఈ అంశంపై ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న ఇతర పిటిషన్లతో కలిపి విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది.

**జర్నలిజానికి ముప్పు తప్పదు: పిటిషనర్ల వాదన**

ఐఝూ తరపున సీనియర్ న్యాయవాది మాధవి దివాన్ వాదనలు వినిపిస్తూ, ఈ చట్టం "ముందస్తు సెన్సార్‌షిప్" విధించేలా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. "ఒక వార్తా కథనం రాయాలంటే, అందులోని వ్యక్తుల అనుమతి కోసం ఎదురుచూడాల్సి వస్తే, ఇక వార్త అనే భావనకే అర్థం ఉండదు. ఈ చట్టం వల్ల న్యూస్ రూమ్‌లు మూతపడతాయి" అని ఆమె కోర్టుకు వివరించారు. గతంలో తీసుకొచ్చిన డేటా పరిరక్షణ చట్టాల ముసాయిదాలలో జర్నలిజానికి మినహాయింపులు ఉండేవని, కానీ తుది చట్టంలో వాటిని తొలగించారని ఆమె గుర్తు చేశారు. చట్టంలోని సెక్షన్ 7, 17(2), 18, 19, 27, 29, 36, 37, 44(3)లతో పాటు, ఋణఋ రూల్స్, 2025లోని 16, 17, 23 నిబంధనలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 19(1)(ఋ)లకు విరుద్ధంగా ఉన్నాయని, వాటిని రద్దు చేయాలని పిటిషనర్లు కోరారు. ఈ నిబంధనల ప్రకారం, ప్రచురితమైన కథనాలపై వ్యక్తులు అభ్యంతరం తెలిపితే, వారి డేటాను తొలగించాల్సి వస్తుంది. ఇది చారిత్రక రికార్డులను సైతం మార్చే ప్రమాదం ఉందని వారు వాదించారు. అలాగే, సెక్షన్ 36 ప్రకారం, ప్రభుత్వం ఎలాంటి జ్యుడీషియల్ పర్యవేక్షణ లేకుండా మీడియా సంస్థల నుంచి సమాచారం కోరవచ్చని, ఇది రహస్య సోర్సుల గోప్యతకు భంగం కలిగిస్తుందని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.250 కోట్ల వరకు జరిమానా విధించడం చిన్న, ప్రాంతీయ మీడియా సంస్థల మనుగడను ప్రశ్నార్థకం చేస్తుందని తెలిపారు.

**ఆర్‌టీఐ చట్టం నిర్వీర్యం**

ఇదే చట్టంలోని సెక్షన్ 44(3) ద్వారా సమాచార హక్కు చట్టం, 2005లోని సెక్షన్ 8(1)(య)ని సవరించడాన్ని కూడా పిటిషనర్లు సవాల్ చేశారు. ఈ సవరణ వల్ల, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కూడా వ్యక్తిగత సమాచారాన్ని పొందడం కష్టతరం అవుతుందని, ఇది పారదర్శకతకు గొడ్డలిపెట్టు అని వాదించారు. 2023లో ఆమోదం పొందిన ఈ చట్టానికి సంబంధించిన నిబంధనలను ప్రభుత్వం 2025లో నోటిఫై చేసింది. 2027 మే నుంచి పూర్తిస్థాయిలో అమలులోకి రానుంది. జర్నలిజానికి మినహాయింపులు కోరుతూ ఐఝూ ఇప్పటికే కేంద్ర సమాచార, ప్రసార, ఐటీ మంత్రిత్వ శాఖలతో చర్చలు జరిపినా ఫలితం లేకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈయూ, యూకే, సింగపూర్ వంటి దేశాల్లోని డేటా చట్టాల్లో జర్నలిజానికి స్పష్టమైన మినహాయింపులు ఉన్నాయని పిటిషనర్లు గుర్తుచేశారు. కేంద్రం ఇచ్చే సమాధానం తర్వాత ఈ కేసు విచారణ కీలక దశకు చేరుకోనుంది.

## సామాన్యులకు చంద్రబాబు సర్కారు భారీ ఊరట..

రాష్ట్రంలో పెరుగుతున్న నిత్యావసరాల ధరల నుంచి సామాన్య ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ధరల నియంత్రణపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కందిపప్పు, పామాయిల్, గోధుమ పిండి వంటి సరుకులను అందుబాటు ధరలకు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వంపై నెలకు రూ.100 కోట్ల అదనపు భారం పడినా, ప్రజలకు మేలు చేకూర్చడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

**దీపావళి నాటికి రేషన్ షాపుల్లో రాయితీ సరుకులు**

నిత్యావసరాల ధరల నియంత్రణపై పౌరసరఫరాల శాఖ అధికారులతో సీఎం చంద్రబాబు మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.170 నుంచి రూ.200 పలుకుతున్న కందిపప్పును రేషన్ కార్డుదారులకు కేవలం రూ.100కే అందించాలని నిర్ణయించారు. అదేవిధంగా, లీటర్ పామాయిల్‌ను రూ.125కు, కిలో గోధుమ పిండిని రూ.25కే సరఫరా చేయాలని ఆదేశించారు. దీపావళి పండుగ నాటికి ఈ సరుకుల పంపిణీని ప్రారంభించేలా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ నిర్ణయం వల్ల లక్షలాది పేద, మధ్యతరగతి కుటుంబాలకు ధరల భారం నుంచి పెద్ద ఊరట లభించనుంది.

**'ధరణి' బియ్యం ఇక మండల కేంద్రాల్లోనూ..**

ప్రభుత్వం 'ధరణి' బ్రాండ్ పేరుతో రైతు బజార్లలో విక్రయిస్తున్న నాణ్యమైన బియ్యాన్ని ఇకపై రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు, మండల కేంద్రాలకు విస్తరించాలని సీఎం ఆదేశించారు. మొబైల్ వాహనాల ద్వారా ప్రజల వద్దకే వెళ్లి ఫైన్ రకం బియ్యాన్ని కిలో రూ.49, సూపర్ ఫైన్ రకాన్ని రూ.50 చొప్పున విక్రయించాలని స్పష్టం చేశారు. బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలను అదుపు చేసేందుకు రైస్ మిల్లర్లు, హోల్‌సేల్ అసోసియేషన్లతో ప్రభుత్వం జరిపిన చర్చలు ఫలించాయి. బీపీటీ స్టీమ్ బియ్యాన్ని కిలో రూ.66కు, సాధారణ స్టీమ్ బియ్యాన్ని రూ.47కు మించకుండా విక్రయించేందుకు మిల్లర్లు అంగీకరించినట్లు అధికారులు సీఎంకు వివరించారు. పొరుగు రాష్ట్రాలకు ధాన్యం అక్రమ రవాణాను అడ్డుకునేందుకు సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద నిఘా పటిష్టం చేయాలని చంద్రబాబు ఆదేశించారు.

**ఉల్లి ధరల నియంత్రణకు చర్యలు**

ఉల్లి ధరల నియంత్రణకు ప్రభుత్వం ఇప్పటికే జోక్యం చేసుకుని రైతు బజార్లలో కిలో రూ.35కే విక్రయిస్తున్నట్లు అధికారులు తెలిపారు. త్వరలోనే మరో 800 మెట్రిక్ టన్నుల ఉల్లిని అందుబాటులోకి తెచ్చి ధరలు మరింత తగ్గేలా చూస్తామని హామీ ఇచ్చారు. కర్నూలు నుంచి కొత్త పంట మార్కెట్‌కు వస్తే ధరలు పూర్తిగా అదుపులోకి వస్తాయని అంచనా వేశారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నిరంతరం పర్యవేక్షించాలని, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా తక్షణమే జోక్యం చేసుకోవాలని సీఎం అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతున్నప్పటికీ, ధరల పెరుగుదల నుంచి ప్రజలను కాపాడటమే తమ ప్రథమ కర్తవ్యమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, పౌరసరఫరాల శాఖ కార్యదర్శి కన్నబాబు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్రపై అర్ణబ్ తుపాను పంజా

అర్ణబ్ తుపాను ప్రభావం ఉత్తరాంధ్ర జిల్లాలపై, ముఖ్యంగా విశాఖపట్నంపై స్పష్టంగా కనిపించడం ప్రారంభమైంది. మంగళవారం ఉదయం నుంచి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షం నగరంలోని పలు ప్రాంతాలను ముంచెత్తింది. గాలి తీవ్రతకు మహారాణిపేట అంగడిదిబ్బ వద్ద ఓ చెట్టు విరిగి పాన్ షాపుపై పడటంతో అది ధ్వంసమైంది. రామ్ నగర్ సేవాసదన్ స్కూల్ సమీపంలో మరో చెట్టు రోడ్డుకు అడ్డంగా కూలిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తుపాను హెచ్చరికల నేపథ్యంలో అధికారులు విశాఖలోని ఆర్‌కే బీచ్, రుషికొండ బీచ్‌లను పూర్తిగా మూసివేశారు. పర్యాటకులు, స్థానికులు సముద్ర తీరానికి రావద్దని తీవ్రంగా హెచ్చరించారు.

తుపాను ప్రభావం శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లోనూ అధికంగా ఉంది. శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకాకుళం, గార, లావేరు, ఆమదాలవలస, పొందూరు సహా 12 మండలాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దాదాపు 4.65 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ వరి పంట కోతకు సిద్ధంగా ఉండగా, ఈదురుగాలులకు పంట నేలవాలుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతానికి వరి కోతలు చేపట్టవద్దని వ్యవసాయ అధికారులు సూచించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కంట్రోల్ రూమ్‌ల ద్వారా పరిస్థితిని సమీక్షిస్తూ, జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. విజయనగరం జిల్లాలోనూ పలుచోట్ల ఈదురుగాలులతో వర్షాలు పడుతుండటంతో, కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి లోతట్టు ప్రాంతాల ప్రజలను సహాయక కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. జిల్లాలో ఈరోజు, రేపు పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, కోనసీమ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. తుపాను వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తీరప్రాంత, లోతట్టు గ్రామాల్లోని ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు, సహాయక కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. మూడు జిల్లాల్లో 24 గంటల పాటు కంట్రోల్ రూమ్‌లు పనిచేయాలని, సహాయక కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కోతకు సిద్ధంగా ఉన్న వరి, మొక్కజొన్న, పత్తి పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని, తుపాను బలహీనపడిన తర్వాత గ్రామస్థాయిలో ఆస్తి, పంట నష్టాన్ని అంచనా వేయాలని పేర్కొన్నారు.

భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకారం.. 'అర్ణబ్' అతి తీవ్ర తుపానుగా మారి, అక్టోబర్ 28వ తేదీ మధ్యాహ్నానికి బాపట్ల, విశాఖపట్నం మధ్య యానాం సమీపంలో తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, గరిష్ఠంగా 140 కిలోమీటర్ల వేగానికి చేరవచ్చని అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో ఉత్తర కోస్తా జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. అధికారులు ఇప్పటికే బాపట్ల జిల్లాలోని చీరాల, ఓడరేవు, రామాపురం బీచ్‌లను మూసివేశారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించి, తమ పడవలను నిజాంపట్నం హార్బర్ జెట్టీ వంటి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కాకినాడ జిల్లాలో 101 సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసి, కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ (0884-2356801, 98499 03879)లను అందుబాటులోకి తెచ్చారు. విద్యుత్ సంబంధిత సమస్యల కోసం 1912 టోల్-ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని ఏపీఈపీడీసీఎల్ సూచించింది. మొత్తంమీద, అర్ణబ్ తుపానును ఎదుర్కొనేందుకు ఏపీ ప్రభుత్వం సర్వసన్నద్ధమైంది.

## లిటిగేషన్లే ఆ పార్టీ రాజకీయం.. మా రెండున్నరేళ్ల కష్టాన్ని గుర్తించండి

- మొదటి పేజి తరువాయి

స్థానిక ఎన్నికల్లో కూడా చారిత్రాత్మక మద్దతుతో కూటమిని ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌లతో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ వ్యవహరిస్తున్న తీరుపై ముఖ్యమంత్రి తీవ్ర విమర్శలు గుప్పించారు. "రాజకీయ పార్టీకి ఉండాల్సిన లక్షణాలు ఆ పార్టీకి లేవు. రాష్ట్రానికి మంచి జరగడం, అభివృద్ధి జరగడం వారికి ఇష్టం లేదు. అందుకే, ఎట్టి పరిస్థితుల్లోనూ స్థానిక సంస్థల ఎన్నికలు జరగనీయకుండా చూడాలన్నదే వారి ఆలోచన. ఈ ఎన్నికలను ఆపడానికి ఏకంగా 62 పిటిషన్లు వేశారు. సర్వేపైనా, డీలిమిటేషన్ పైనా, బీసీ రిజర్వేషన్లపైనా కోర్టులకెక్కారు. ఇప్పుడు ఎన్నికలు జరగకపోతే కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సంఘం నిధులు ఆగిపోతాయి. స్థానిక సంస్థలు అభివృద్ధి చెందడం ఆ పార్టీకి ఇష్టం లేదు. బెంగళూరు నుంచి వచ్చి హిట్ అండ్ రన్ తరహాలో దాడులు చేస్తున్నారు. తీవ్రవాదుల్లా వ్యవహరిస్తున్నారు. గొడ్డలి పార్టీ నేతలు ఈ హింసా విధానాన్ని విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో కలవాలి" అని చంద్రబాబు హితవు పలికారు. తమ ప్రభుత్వ సహనాన్ని, సంయమనాన్ని కూడా ఆ పార్టీ దుర్వినియోగం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఆస్తుల కోసం సొంత చెల్లెల్ని, తల్లిని మోసం చేస్తున్నారు. అతని ఆలోచన ప్యాలెస్ కోసం, మా తపన పేద ప్రజల కోసం. గొడ్డలి పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా వాటిని సమర్థంగా దాటుకుని ముందుకెళతాం" అని వివరించారు.

**ట్రిపుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి వేగం**

గత ప్రభుత్వ పాలన విధ్వంసంతోనే సాగిందని, ప్రజాకంటక పాలనను అంతమొందించడానికే ప్రజలు కూటమికి చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని చంద్రబాబు గుర్తుచేశారు. "విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించే బాధ్యతను ప్రజలు మాకు అప్పగించారు. ఎల్ నినో కరవు పరిస్థితులు, అర్ణబ్ తుపాను వంటి ప్రకృతి విపత్తులు ఎదురైనా ఎక్కడా అభివృద్ధి ఆగకుండా చర్యలు తీసుకున్నాం. బటన్ నొక్కుతున్నాం కానీ గుంతలు పూడ్చలేమని గత పాలకులు చేతులెత్తేస్తే, మేం సంక్షేమం అందిస్తూనే అభివృద్ధి చేసి చూపిస్తున్నాం. సాగునీటి ప్రాజెక్టుల నుంచి డేటా సెంటర్ల వరకు ప్రతిచోటా అభివృద్ధి కనిపిస్తోంది" అని అన్నారు. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా మూడు ఎకనామిక్ రీజియన్లను అభివృద్ధి చేస్తున్నామని, గ్రీన్ ఎనర్జీ కారిడార్ కింద రూ.27 వేల కోట్ల ప్రాజెక్టు రాష్ట్రానికి వచ్చిందని తెలిపారు. గత పాలకులు గోదావరిలో ముంచేసిన పోలవరం ప్రాజెక్టును వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేస్తాం అని హామీ ఇచ్చారు. రెండున్నరేళ్లలో ప్రతి రంగంలో మార్పు తీసుకొచ్చి, ప్రతి కుటుంబానికీ న్యాయం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని కొనసాగించడానికి స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి 'ట్రిపుల్ ఇంజన్' ప్రభుత్వానికి శక్తినివ్వాలని ప్రజలను కోరారు.

**సీట్ల సర్దుబాటుపై అపూర్వ కసరత్తు**

స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు కోసం తాను, పవన్ కల్యాణ్ గతంలో ఎన్నడూ చేయనంత కసరత్తు చేశామని చంద్రబాబు తెలిపారు. "ఎంపీటీసీ స్థాయి వరకు సీట్ల సర్దుబాటు, అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాం. జనాభా దామాషా ప్రకారం సోషల్ ఇంజనీరింగ్ ఆధారంగానే సీట్లు కేటాయించాం. కూటమి ధర్మాన్ని పాటిస్తూ బీ-ఫాం ఇచ్చిన అభ్యర్థుల గెలుపునకే నేతలు, కార్యకర్తలు కృషి చేయాలి. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఎవరూ వ్యవహరించవద్దు. ప్రస్తుతం సీట్లు ఇవ్వలేని వారికి భవిష్యత్తులో తప్పక న్యాయం చేస్తాం" అని ఆయన స్పష్టం చేశారు.

## 'ప్రభుత్వం కళ్లముందే ఇదంతా..' ఔషధ ధరలపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

- మొదటి పేజి తరువాయి

తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రజల ప్రాణాలకు సంబంధించిన అంశాన్ని కేవలం వ్యాపార కోణంలో చూడకూడదని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం అక్టోబర్ 27, 2026న తన తీర్పును రిజర్వ్ చేసింది.

**రూ.11 వేల ఇంజెక్షన్‌కు రూ.1.30 లక్షలా?**

క్యాన్సర్ చికిత్సకు ఉపయోగించే కీమోథెరపీ ఇంజెక్షన్‌ను డీలర్ ధరకు రూ.11 వేలకే పొందే అవకాశం ఉన్నప్పటికీ, ఓ ప్రైవేటు ఆసుపత్రి అదే ఇంజెక్షన్‌కు రూ.1.30 లక్షలు వసూలు చేసిన ఘటనను ధర్మాసనం ప్రస్తావించింది. ఇంత భారీ ధర వ్యత్యాసానికి సమర్థన ఏమిటని ప్రశ్నించింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం.. ఔషధాల గరిష్ఠ చిల్లర ధర (ఎంఆర్‌పీ), రిటైలర్లకు విక్రయించే ధర మధ్య ఇంత తేడా ఎందుకు ఉంటోందని కేంద్రాన్ని నిలదీసింది. ప్రభుత్వ పర్యవేక్షణలోనే ఇవన్నీ జరుగుతున్నాయని వ్యాఖ్యానించింది.

**అన్ని మందులకూ ధరల నియంత్రణ ఎందుకు లేదు?**

ప్రస్తుతం ధరల నియంత్రణ పరిధిలోకి వచ్చే మందులకు నిర్దేశిత గరిష్ఠ ధరలు వర్తిస్తుండగా, ఆ జాబితాలో లేని అనేక ఔషధాల ప్రారంభ ధరలను తయారీదారులు నిర్ణయిస్తున్నారు. ఈ విధానంపై సుప్రీంకోర్టు ప్రశ్నలు లేవనెత్తింది. క్యాన్సర్ మందులకే కాకుండా ఇతర అత్యవసర ఔషధాల ధరలపైనా నియంత్రణ అవసరాన్ని పరిశీలించింది. మరోవైపు, ఔషధాల ధరలను నిర్ణయించేటప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే ధరలు, మందుల లభ్యత, పరిశ్రమ అభివృద్ధి, పోటీ వంటి అంశాల మధ్య సమతుల్యత పాటించాల్సి ఉంటుందని కేంద్ర ప్రభుత్వం తరపున న్యాయవాది వాదించారు. అయితే, రోగుల ప్రాణాలకు సంబంధించిన విషయంలో అధిక ధరల భారాన్ని ఎలా సమర్థిస్తారని ధర్మాసనం ప్రశ్నించింది.

**తీర్పుపై ఆసక్తి**

న్యాయవాది కిషన్ చంద్ జైన్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంలో జనరిక్ మందుల ప్రిస్క్రిప్షన్లను తప్పనిసరి చేయడం, ధరల నియంత్రణ పరిధిలో లేని మందుల ప్రారంభ ధరలకు పరిమితులు విధించడం, వైద్య వినియోగ వస్తువులపై వాణిజ్య మార్జిన్లను నియంత్రించడం వంటి అంశాలను లేవనెత్తారు. ఈ పిటిషన్లపై వాదనలు విన్న సుప్రీంకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. మందుల ధరల నియంత్రణపై న్యాయస్థానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఇప్పుడు కీలకంగా మారింది.

## నవంబర్ 1 నుంచి 1500కే లోకల్ ఫాస్టాగ్ వార్షిక పాస్

- మొదటి పేజి తరువాయి

ఈ లోకల్ పాస్ అందుబాటులోకి తెచ్చింది. టోల్‌ప్లాజాలకు 20 కి.మీ.లోపు పరిధిలోని వ్యక్తిగత వాహనదారులు ఈ పాస్ తీసుకోవచ్చు. దీని ధరను రూ.1500గా నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ సంబంధిత నిబంధనలను సవరించింది. నవంబర్ 1 నుంచి ఈ రాయితీ పాస్ అందుబాటులోకి రానుంది.

మున్సిపాలిటీ, పట్టణ పరిధిలో ఉంటే రూ.3వేలు చెల్లించాల్సి ఉంటుంది. ఇది ఒక్క టోల్‌ప్లాజాకే వర్తిస్తుంది. ఇతర రూట్లలో పని చేయదు. జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్ వేలపై ప్రయాణించేటప్పుడు యథాతథంగా రుసుములు చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ ప్రత్యామ్నాయ మార్గం లేదా సర్వీసు రోడ్డు ఉన్నా లోకల్ పాస్ జారీ చేయరు. కమర్షియల్ వాహనాలకు ఇది వర్తించదు. ప్రస్తుతం వ్యక్తిగత వాహనదారులకు వార్షిక పాస్ రూ.3 వేలకు లభ్యమవుతోంది. దీని సాయంతో ఏడాది లేదా 200 ట్రిప్పులు (ఏది ముందైతే అది) చెల్లుబాటు అవుతుంది. ఏటా ఏప్రిల్ 1న ఛార్జీలను కేంద్రం సవరించే అవకాశం ఉంటుంది.

## ఇన్నేళ్లు 'నా స్టోరీ' వాళ్లు చెప్పారు.. ఇక నావంతు

- మొదటి పేజి తరువాయి

దశాబ్దాలుగా తన గురించి ఇతరులే కథనాలు రాశారని, ఇప్పుడు తన కథను తానే చెప్పుకునే సమయం వచ్చిందని ఆమె పేర్కొన్నారు. తన పుస్తకం విడుదలకు ముందు సోషల్ మీడియాలో పంచుకున్న వీడియోలో ఈ విషయాలను వెల్లడించారు.

**నవంబర్ 10న పుస్తకం విడుదల**

సోనియా గాంధీ రాసిన 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' (దీవశ్రీశీఅస్త్రఋఅస్త్ర: ҇ూ జీశీబతీఅవఎ శీట ూశీజవ) పుస్తకం నవంబర్ 10న విడుదల కానుంది. ఈ పుస్తకంలో ఇటలీలో గడిపిన బాల్యం నుంచి భారత్‌లో తన జీవితం, రాజీవ్ గాంధీతో పరిచయం, వివాహం, రాజకీయ పరిణామాల వరకు అనేక వ్యక్తిగత అనుభవాలను వివరించినట్లు సమాచారం. తన గురించి గతంలో వచ్చిన కొన్ని కథనాల్లో వాస్తవాలకు విరుద్ధమైన వివరాలు ఉన్నాయని, మరికొన్ని విషయాలను అతిశయోక్తిగా చిత్రీకరించారని సోనియా అభిప్రాయపడ్డారు. తన పుస్తకం చదివిన తర్వాత కొందరి అభిప్రాయాలు మారవచ్చని, మరికొందరు తనను భిన్నంగా అర్థం చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. పుస్తకం విడుదల సందర్భంగా కొంత చర్చ, వివాదం చోటుచేసుకోవచ్చని కూడా సోనియా గాంధీ సంకేతాలిచ్చారు. ఇన్నాళ్లూ ఇతరులు చెప్పిన తన జీవిత కథకు బదులుగా, తన అనుభవాలను స్వయంగా ప్రజల ముందుకు తీసుకురావాలన్నది ఆమె ఉద్దేశంగా కనిపిస్తోంది.

## ఇన్నేళ్లు 'నా స్టోరీ' వాళ్లు చెప్పారు.. ఇక నావంతు

- మొదటి పేజి తరువాయి

దశాబ్దాలుగా తన గురించి ఇతరులే కథనాలు రాశారని, ఇప్పుడు తన కథను తానే చెప్పుకునే సమయం వచ్చిందని ఆమె పేర్కొన్నారు. తన పుస్తకం విడుదలకు ముందు సోషల్ మీడియాలో పంచుకున్న వీడియోలో ఈ విషయాలను వెల్లడించారు.

**నవంబర్ 10న పుస్తకం విడుదల**

సోనియా గాంధీ రాసిన 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' (దీవశ్రీశీఅస్త్రఋఅస్త్ర: ҇ూ జీశీబతీఅవఎ శీట ూశీజవ) పుస్తకం నవంబర్ 10న విడుదల కానుంది. ఈ పుస్తకంలో ఇటలీలో గడిపిన బాల్యం నుంచి భారత్‌లో తన జీవితం, రాజీవ్ గాంధీతో పరిచయం, వివాహం, రాజకీయ పరిణామాల వరకు అనేక వ్యక్తిగత అనుభవాలను వివరించినట్లు సమాచారం. తన గురించి గతంలో వచ్చిన కొన్ని కథనాల్లో వాస్తవాలకు విరుద్ధమైన వివరాలు ఉన్నాయని, మరికొన్ని విషయాలను అతిశయోక్తిగా చిత్రీకరించారని సోనియా అభిప్రాయపడ్డారు. తన పుస్తకం చదివిన తర్వాత కొందరి అభిప్రాయాలు మారవచ్చని, మరికొందరు తనను భిన్నంగా అర్థం చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. పుస్తకం విడుదల సందర్భంగా కొంత చర్చ, వివాదం చోటుచేసుకోవచ్చని కూడా సోనియా గాంధీ సంకేతాలిచ్చారు. ఇన్నాళ్లూ ఇతరులు చెప్పిన తన జీవిత కథకు బదులుగా, తన అనుభవాలను స్వయంగా ప్రజల ముందుకు తీసుకురావాలన్నది ఆమె ఉద్దేశంగా కనిపిస్తోంది.

## మీరు 2.0 అంటే... మేం 10x చూపిస్తాం

- మొదటి పేజి తరువాయి

ఇక్కడ ఎవరూ లేరని పవన్ స్పష్టం చేశారు. బలహీనులు మాత్రమే బెదిరింపుల భాష మాట్లాడతారని, బలవంతులు ఎప్పుడూ అలా చేయరని అన్నారు. ఇలాంటి మాటల వల్లే గత ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పిన విషయాన్ని మరువరాదని అన్నారు. వైసీపీ 1.0 పాలనలో జరిగిన హింసను తాము ధైర్యంగా ఎదుర్కొన్నామని, ప్రజలకు అండగా ఎలా నిలవాలో తమకు బాగా తెలుసని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించినట్లుగా, జగన్ ప్రజల్లోకి వస్తే వారి కష్టాలు, మనోభావాలు అర్థమవుతాయని పవన్ హితవు పలికారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్డీఏ కూటమి ఐక్యంగానే ఉంటుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు వంటి సంక్లిష్టతలు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రగతి కోసం కలిసికట్టుగా ముందుకు సాగుతామని తెలిపారు. రాజకీయ నాయకులు బాధ్యతాయుతంగా మాట్లాడాలి తప్ప హెచ్చరికలు జారీ చేయకూడదని సూచించారు. ఇదే సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, వైసీపీ నేతల ప్రవర్తన వల్ల సమాజం నష్టపోతోందని విమర్శించారు.

# ఆర్నాబ్ తుఫాన్ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**- అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటికి రావద్దు - మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ అక్టోబర్ 27**

ఆర్నాబ్ తుఫాన్ ప్రభావిత నేపద్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు, తీవ్ర ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైతే తప్ప ఇళ్ల నుంచి ప్రజలు బయటకు రావద్దని మంత్రి కోరారు. అధికారుల సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.



ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టిందని తెలిపారు. అన్ని విభాగాల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటారని ఏవైనా ఇబ్బందులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. ప్రజల భద్రతే కూటమి ప్రభుత్వ మొదటి ప్రాధాన్యతని, ప్రజలకు అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి డా. డోలా శ్రీ వీరాంజనేయస్వామి అన్నారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# కందుకూరు మండలం ఎంపీపీగా నార్నె రాధా?

**-పది ఎంపీటీసీ స్థానాల్లో టీడీపీ ఏకగ్రీవ విజయం -మాచవరంలోనే పోలింగ్**

**-ఎమ్మెల్యే ఇంటూరి ఆశీస్సులతో రాధాకు అవకాశం దక్కే ఛాన్స్!**





**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 27:**

కందుకూరు మండల పరిషత్ అధ్యక్ష (ఎంపీపీ) పీఠాన్ని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకునే దిశగా అడుగులు వేస్తుండటంతో, తదుపరి ఎంపీపీగా ఎవరిని ఎంపిక చేస్తారన్న అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో పలుకూరు గ్రామానికి చెందిన మాజీ మండల టీడీపీ అధ్యక్షుడు రోశయ్య సతీమణి నార్నె రాధా పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆమె ఎంపీపీగా ఎంపిక దాదాపు ఖరారైనట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

**పది స్థానాలు టీడీపీ ఖాతాలోకి!.....**

కందుకూరు మండలంలోని మొత్తం 11 ఎంపీటీసీ స్థానాలకు గాను సుమారు పది స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సమాచారం. మాచవరం ఎంపీటీసీ స్థానానికి మాత్రమే పోలింగ్ జరగనుంది. ఈ పరిణామంతో మండల పరిషత్‌పై టీడీపీ పట్టు సాధించినట్లయింది. దీంతో ఎంపీపీ పదవి ఎవరికి దక్కుతుందన్న చర్చ పార్టీ శ్రేణుల్లో జోరందుకుంది.

**రాధా వైపే ఎమ్మెల్యే మొగ్గు?....**

కోవూరు ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసి ఏకగ్రీవంగా ఎన్నికైన నార్నె రాధాకు ఎంపీపీ పదవి దక్కే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. రోశయ్యకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో మంచి సాహిత్యం ఉండటం రాదా కు కలిసివచ్చే అంశం.స్థానిక శాసనసభ్యుడు ఇంటూరి నాగేశ్వరరావు ఆశీస్సులు ఆమెకు ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. అయితే ఎంపీపీ ఎంపికపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

**పార్టీ కోసం కష్టపడిన కుటుంబానికి గుర్తింపు!....**

మాజీ మండల టీడీపీ అధ్యక్షుడు రోశయ్య పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తూ, మృదుస్వభావిగా గుర్తింపు పొందారని పలువురు టీడీపీ నాయకులు పేర్కొంటున్నారు. పార్టీ పట్ల ఆయన చూపిన నిబద్ధత, సేవలను గుర్తించి ఆయన కుటుంబానికి ఎంపీపీ పదవి రూపంలో అవకాశం కల్పించవచ్చని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. మొత్తానికి కందుకూరు మండల పరిషత్‌లో టీడీపీకి స్పష్టమైన ఆధిక్యం లభించిన నేపథ్యంలో, ఎంపీపీ ఎంపికపై ఉత్కంఠ నెలకొంది. నార్నె రాధా పేరు ప్రధానంగా వినిపిస్తున్నప్పటికీ, తుది నిర్ణయం వెలువడిన తర్వాతే ఎంపీపీ ఎవరనేది అధికారికంగా స్పష్టత రానుంది.

# పోస్టర్‌ను ఆవిష్కరించిన ప్రకాశం జిల్లా ఎస్పీ




**ఒంగోలు క్రైమ్, పెన్ పవర్ అక్టోబర్ 27**

విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా, అవినీతి నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఏసీబీ, ఒంగోలు ఇన్‌స్పెక్టర్ల అభ్యర్థన మేరకు మంగళవారం ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్ష వర్ధన్ రాజు అవినీతి నిరోధక అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రభుత్వ సేవల్లో పారదర్శకత, నిజాయితీ, జవాబుదారీతనాన్ని పెంపొందించడంతో పాటు అవినీతిని నిర్మూలించాల్సిన ఆవశ్యకతను ఈ పోస్టర్ తెలియజేస్తుంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, ఎవరైనా లంచం అడిగినా లేదా అవినీతికి పాల్పడినా, ఆ విషయాన్ని ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ లిలి1064లిలికు ఫోన్ చేసి తెలియజేయాలని, వాట్సాప్ నంబర్ 94404 40057కు సమాచారం పంపించాలని లేదా [complaints- acb@ap.gov.in](mailto: complaints- acb@ap.gov.in) అనే ఈ-మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. అదనంగా, 0866-2428770 నంబర్ ద్వారా కూడా ఏసీబీని సంప్రదించవచ్చని తెలిపారు. అవినీతిని నిర్మూలించడంలో ప్రజలు చురుకుగా భాగస్వాములు కావాలని, అవినీతి కార్యకలాపాలకు సంబంధించిన విశ్వసనీయ సమాచారాన్ని ఏసీబీ అధికారులకు అందించి సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. ప్రజల భాగస్వామ్యంతోనే అవినీతిని అరికట్టి, సుపరిపాలనను సాధించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, ప్రగతికి దోహదపడగలమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ ఇన్స్పెక్టర్లు టి. వి.శ్రీనివాసరావు, బి. రమేష్, ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ విధానాలే రైతు ఆత్మహత్యాయత్నానికి కారణం

**- రూ.35 లక్షల అప్పులతో దిక్కుతోచని స్థితిలో పొగాకు రైతు**

**- రైతు సంఘం అధ్యక్షులు పమిడి వెంకట్రావు, కార్యదర్శి జుజ్జూరి జయంత్‌బాబు**



**ఒంగోలు క్రైమ్, పెన్ పవర్ అక్టోబర్ 27**

పంటల సాగులో నష్టాలు.. మరోవైపు పెరిగిపోతున్న అప్పులు.. వెరసి రైతు కుటుంబాలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్నాయని, ప్రభుత్వాలు, పొగాకు బోర్డు రైతుల సమస్యలను పట్టించుకోకపోవడంతోనే ఈ దుస్థితి ఏర్పడుతోందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఎల్‌బీజీ) విమర్శించింది. కొండేపి మండలం మిట్టపాలెం గ్రామానికి చెందిన పొగాకు రైతు మండవ కోటిలింగం రూ.35 లక్షల అప్పుల భారంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడటం ప్రభుత్వ విధానాల వైఫల్యానికి నిదర్శనమని పేర్కొంది. తక్షణమే ఆయనకు మెరుగైన వైద్యం అందించి, అప్పులు మాఫీ చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేసింది. ఒంగోలు జీజీహెచ్ (రిమ్స్)లో చికిత్స పొందుతున్న కోటిలింగాన్ని మంగళవారం రైతు సంఘం అధ్యక్షులు పమిడి వెంకట్రావు, కార్యదర్శి జుజ్జూరి జయంత్‌బాబు, రైతు సంఘం (మల్లయ్యలింగం భవన్) అధ్యక్షులు వడ్డి హనుమారెడ్డి, రైతు నాయకులు తుబాటి శ్రీకాంత్, వేజండ్ల సింగయ్య, చెరుకూరి వాసు తదితరులు పరామర్శించారు. అనంతరం ఎల్‌బీజీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడారు. ఈ ఏడాది పొగాకు సాగులో నష్టాలు వస్తాయని రైతులు ముందుగానే ఆందోళన వ్యక్తం చేసినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని నాయకులు విమర్శించారు. పొగాకు వేలం కేంద్రాలు ప్రారంభమైనప్పటి నుంచే కొనుగోళ్ల కోసం రూ.వెయ్యి కోట్లు కేటాయించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వాలు స్పందించలేదన్నారు. పొగాకు బోర్డు అధికారులు సైతం రైతుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపకుండా హామీలతో కాలయాపన చేశారని ఆరోపించారు. పంటకు గిట్టుబాటు ధర లభించక, పెట్టుబడుల కోసం చేసిన అప్పులు తీర్చలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వాలు సకాలంలో స్పందించి కొనుగోళ్లకు తగిన ఏర్పాట్లు చేసి ఉంటే రైతులకు ఈ పరిస్థితి వచ్చేది కాదని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి డోలా బాలవీరాంజ నేయస్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న కొండేపి నియోజకవర్గంలోని మిట్టపాలెం గ్రామానికి చెందిన కోటిలింగం పొగాకు తోపాటు ఇతర పంటల్లోనూ నష్టాలను చవిచూశారని నాయకులు తెలిపారు. అన్ని పంటలకు సంబంధించి సుమారు రూ.35 లక్షల అప్పులు పేరుకుపోవడంతో దిక్కుతోచని స్థితిలో కొండేపి పొగాకు బోర్డు సమీపంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని చెప్పారు. రైతు కుటుంబాలు అప్పుల భారంతో కుదేలవుతున్నా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోకపోవడం ఆందోళనకరమన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కోటిలింగానికి మెరుగైన వైద్యం అందించాలని, ఆయన అప్పులను మాఫీ చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. రీషెడ్యూల్ చేసిన రుణాలపై వడ్డీని పూర్తిగా మాఫీ చేయాలని విజ్ఞప్తి చేశారు. పొగాకు రైతుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తే వ్యవసాయ సంక్షోభం మరింత తీవ్రమవుతుందని హెచ్చరించారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను అప్పుల ఊబి నుంచి బయటపడేసే చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

# తీర ప్రాంతంలోని గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు - ఎస్పీ -వి.హర్షవర్ధన్ రాజుతో కలిసి కనపర్తి గ్రామంలో పర్యటన**

**ఒంగోలు క్రైమ్, పెన్ పవర్ అక్టోబర్ 27**

అర్నబ్ తీవ్ర తుఫాన్ దృష్ట్యా తీర ప్రాంతంలోని గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు సూచించారు. మంగళవారం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజుతో కలిసి నాగులుప్పలపాడు మండలం కనపర్తి గ్రామంలో ఆయన పర్యటించారు. సముద్ర తీరాన్ని వారు పరిశీలించారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన తుఫాన్ షెల్టర్ కేంద్రాన్ని కూడా సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ తుఫాన్ దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వం నుంచి తదుపరి ఆదేశాలు వచ్చేవరకు సముద్రం వద్దకు వెళ్ళవద్దని సూచించారు. తుఫాన్ కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ప్రజలు కూడా ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ తుఫాన్ తీవ్రతపై డప్పు చాటింపు ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి పరిస్థితి ఎదురైనా సమర్థంగా ఎదుర్కొనేలా అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. విద్యుత్



సరఫరాకు ఆటంకం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముందు జాగ్రత్తగా జనరేటర్లు, ట్రాక్టర్లు, పొక్లెయిన్లు, మిషన్ రంపాలు, పెట్రోల్ బంకులలో పూర్తిస్థాయిలో ఇంధనాన్ని అందుబాటులో పెట్టుకోవాలన్నారు. పరిస్థితిని నిరంతరం గమనిస్తూ ఉండాలని, వృద్ధులు, బాలింతలు, గర్భిణులను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తుఫాన్ షెల్టర్ లో అవసరమైన మందులను అందుబాటులో పెట్టుకోవాలని చెప్పారు. ప్రజలకు ఎలాంటి సహాయం కావాలన్నా కలెక్టర్ కార్యాలయంతోపాటు తహసిల్దార్ కార్యాలయంలోనూ కాల్



సెంటర్ ఏర్పాటు చేసామన్నారు. ఎస్పీ మాట్లాడుతూ తీర ప్రాంతంలో గస్తీని పెంచామన్నారు. తుఫాన్ దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా రెవెన్యూ, పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక కమ్యూనికేషన్ సెట్ కూడా అందుబాటులో ఉంచామన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, డిపిఒ అనుపమ, ఏపీ సిపిడిసిఎల్ ఎస్.ఈ. వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్, మండల స్థాయి అధికారులు ఉన్నారు.

# యర్రగొండపాలెం18 ఎంపీటీసీ స్థానాల్లో టీడీపీ కైవసం



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ అక్టోబర్ 27**

యర్రగొండపాలెం మండల పరిషత్ ఎన్నికల ఉపసంహరణ ముగింపు రోజు 18ఎంపీటీసీ స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు దింతో ఎంపీపీ పదవిని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది. మండలంలో మొత్తం 18 ఎంపిటిసి స్థానాల నుండి అభ్యర్థులు నామినేషన్లు వేయగా, ప్రత్యర్థులు ఎవరు పోటీలో లేనందున 18 ఎంపీటీసీ స్థానాలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి బాలు నాయక్ తెలిపారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ 18 ఎంపిటిసి స్థానాలకు నామినేషన్లను ఇరు రాజకీయ పార్టీల అభ్యర్థుల నుండి 73 నామినేషన్లు దాఖలు కాగా,వివిధ రకాల కారణాలతో 31 నామినేషన్లను తిరస్కరించినట్లు ఆయన తెలిపారు.42 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం పొందగా,వారిలో 24 మంది అభ్యర్థులు తన నామినేషన్లు ఉపసంహరణ చేసుకున్నారని తెలిపారు.18 ఎంపిటిసిలు తెలుగుదేశం పార్టీకి చెందిన అభ్యర్థులు ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి బాలు నాయక్ తెలిపారు.అమానుగుడిపాడు స్థానం నుంచి ఎంపిటిసిగా పిడికిటి సుబ్బారావు,కొలుకుల నుంచి బత్తుల పాలంకయ్య,గంగాపాలెం నుంచి కొమ్ము ప్రశాంతి కుమారి,గంజివారిపల్లె నుంచి కుడుముల బుజ్జి,గురిజేపల్లి నుంచి కందుల మల్లికార్జున రెడ్డి,గుట్లపుసాల నుంచి కామేపల్లి లింగమ్మ,గొల్లవిడిపి నుంచి సంద్రపాటి చిన్న మార్క్,తమ్మడపల్లి నుంచి మురారి చిన్న నాసరయ్య,బోయలపల్లి నుంచి కొమ్ము మరియమ్మ,మిల్లంపల్లి నుంచి తుడిమెల్ల జ్యోతి,యర్రగొండపాలెం-1 నుంచి పమిడిమర్రి కిషోర్,యర్రగొండపాలెం-2 చిట్యాల వెంగళ రెడ్డి,యర్రగొండపాలెం-3 నుంచి షేక్ బిబాష,యర్రగొండపాలెం-4 నుంచి పేరం భాగ్యలక్ష్మి,యర్రగొండపాలెం-5 నుంచి దూదేకుల దస్తగిరి,వీరభద్రాపురం-1 నుంచి జానవత్ బాబు నాయక్,వీరభద్రాపురం-2 నుంచి మేకల గురవమ్మ,వెంకటాద్రిపాలెం నుంచి చిట్యాల సుప్రజలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికైన ఎంపిటిసిలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బాలు నాయక్ ఏకగ్రీవం అయినట్లు డిక్లరేషన్ పత్రాలు అందజేశారు.మండలం మొత్తం 18 ఎంపీటీసీలు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు కైవసం చేసుకోవడంతో మండల టీడీపీ కన్వీనర్ వెంగళ రెడ్డి ఆధ్వర్యంలో కూటమి నేతలు విజయ సంకేతాలు చూపిస్తూ,ఆనందోత్సాహాలతో సీఎం చంద్రబాబు నాయుడు,మంత్రి లోకేష్,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు నాయకత్వం అంటూ నినాదాలు చేశారు.బాణసంచా కాల్చి సంబరాల్లో చేసుకున్నారు.

# మార్కాపురంలో క్షుద్రపూజల కలకలం

**రాయవరంలో వెలుగుచూసిన చేతబడి ఆనవాళ్లు**

**నూతన ఆర్టీఓ కార్యాలయం వెనుక బొమ్మతో పూజలు**

**భయాందోళనలో స్థానికులు**



**మార్కాపురం పెన్ పవర్, అక్టోబర్ 27**

మార్కాపురం జిల్లా కేంద్రంలో క్షుద్ర పూజల కలకలం చోటుచేసుకుంది. మార్కాపురం మండలం రాయవరం గ్రామ సమీపంలో అనుమానాస్పద పూజల ఆనవాళ్లు బయటపడటంతో స్థానికుల్లో తీవ్ర భయాందోళన నెలకొంది. వివరాల్లోకి వెళితే.. నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఆర్టీఓ కార్యాలయం వెనుక ఉన్న పొలంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు నిర్వహించారు. ముగ్గులు వేసి, మధ్యలో ఒక బొమ్మను ఉంచి, చుట్టూ పసుపు, కుంకుమ, నిమ్మకాయలతో ప్రత్యేక పూజలు చేసిన ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఉదయం పొలం వైపు వెళ్లిన స్థానికులు దీనిని గమనించి ఒక్కసారిగా భయానికి గురయ్యారు. ఇది పక్కా చేతబడి తరహా పూజలే అని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై స్థానికులు అధికారులకు సమాచారం అందించారు. గ్రామ శివార్లలో ఇలాంటి పూజలు చేయడం వెనుక ఎవరున్నారు, దీని ఉద్దేశ్యం ఏమిటనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు తెలుగు యువకుడి సాహస పరుగు

**చిరుధాన్యాలపై అవగాహన కోసం అల్ట్రా రన్నర్ రవికుమార్ 'మిల్లెట్ రన్'**

**శ్రీనగర్ లాల్ చౌక్ లో జెండా ఊపి ప్రారంభించిన జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వ పెద్దలు**



**మార్కాపురం పెన్ పవర్ అక్టోబర్ 27**

కనుమరుగవుతున్న చిరుధాన్యాల ప్రాధాన్యతను చాటిచెప్పేందుకు ఓ తెలుగు యువకుడు సాహసోపేత పరుగుకు శ్రీకారం చుట్టాడు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 90 రోజుల పాటు సాగే ఈ మిల్లెట్ రన్ జాతీయ స్థాయిలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. కర్నూలు జిల్లా, కర్నూలు మండలం రేమట గ్రామానికి చెందిన అల్ట్రా రన్నర్, 2006 హాంగ్ కాంగ్ ఓపెన్ కరాటే గోల్డ్ మెడలిస్ట్ రవికుమార్ కోగూరు ఈ పరుగును ప్రారంభించారు. మంగళవారం శ్రీనగర్ లోని ప్రసిద్ధ లాల్ చౌక్ వద్ద జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వ పెద్దలు భారత జాతీయ జెండా ఊపి ఈ పరుగును లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా రవికుమార్ కోగూరు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన భారతాన్ని నిర్మించడంలో ఆహారపు అలవాట్లు, రోజువారీ వ్యాయామం చాలా కీలకం. మిల్లెట్ మ్యాన్ ఆఫ్ ఇండియా, పద్మశ్రీ డాక్టర్ ఖాదర్ వలీ గారి సందేశాన్ని, ఫిట్నెస్ మంత్రాన్ని కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఉన్న ప్రతి ఒక్కరికీ తెలియజేయడమే నా యాత్ర లక్ష్యం అని తెలిపారు.రోజుకు 60 కిలోమీటర్ల లక్ష్యంతో పరిగెడతానని, ఈ పరుగు 90 రోజుల పాటు కొనసాగుతుందని ఆయన వెల్లడించారు. ఆధునిక జీవనశైలి వల్ల వస్తున్న ఎన్నో రోగాలకు చిరుధాన్యాలను (మిల్లెట్స్) ఆహారంగా తీసుకోవడం ద్వారా పరిష్కారం లభిస్తుందని, మనిషి సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటాడని ఆయన పేర్కొన్నారు.తెలుగు యువకుడు చేస్తున్న ఈ సాహస ప్రయత్నాన్ని జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వ పెద్దలు ప్రత్యేకంగా అభినందించినట్లు ఆయన తెలిపారు.

# అద్దంకిలో రెండు ఎంపీటీసీ స్థానాలు టీడీపీ ఏకగ్రీవం

**38 మంది ఉపసంహరణ..**

**12 స్థానాల్లో.. బరిలో 28 మంది అభ్యర్థులు**



**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) అక్టోబర్ 27:**

అద్దంకి మండల పరిధిలో స్థానిక సంస్థల ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ మంగళవారంతో ముగిసింది. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసే సమయానికి మండలంలోని రెండు ఎంపీటీసీ స్థానాలు తెలుగుదేశం పార్టీ పరమైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అధికారికంగా ప్రకటించారు. ధేనువకొండ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థి ఇండ్ల. వెంకాయమ్మ, కలవకూరు స్థానం నుంచి టీడీపీ అభ్యర్థి సందెపాం. జేమ్స్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**మొత్తం 38 మంది ఉపసంహరణ..**

మండలంలోని మొత్తం 14 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి పరిశీలన అనంతరం 68 నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు తేలింది. కాగా, నామినేషన్ల ఉపసంహరణలో భాగంగా ఈ నెల 25వ తేదీన ముగ్గురు, 26న ఎనిమిది మంది తమ నామినేషన్లను వెనక్కి తీసుకోగా, చివరి రోజైన మంగళవారం ఏకంగా 27 మంది అభ్యర్థులు పోటీ నుంచి విరమించుకున్నారు. దీంతో మండల వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 38 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు.

**12 స్థానాలకు ఎన్నికలు.. బరిలో 28 మంది..**

మండల వ్యాప్తంగా రెండు స్థానాలు ఏకగ్రీవం కావడంతో మిగిలిన 12 ఎంపీటీసీ ప్రాదేశిక స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ 12 స్థానాల్లో మొత్తం 28 మంది అభ్యర్థులు తుది పోటీలో మిగిలినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఉపసంహరణల పర్వం ముగియడంతో బరిలో నిలిచిన అభ్యర్థుల జాబితాను ఖరారు చేసి గుర్తులు కేటాయించనున్నట్లు, ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# ఒంగోలులో టాస్క్ ఫోర్స్ దాడులు

**- సింగిల్ నంబర్ లాటరీ నిర్వహిస్తున్న అదుపులోకి ఇద్దరు**

**ఒంగోలు క్రైమ్, పెన్ పవర్ అక్టోబర్ 27**

ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, ఒంగోలు టాస్క్ ఫోర్స్ ఇన్‌ఛార్జ్ సీఐ కమలాకర్ నేతృత్వంలో టాస్క్ ఫోర్స్ ఎస్ఐ చెంచయ్య, సిబ్బంది మంగళవారం ఒంగోలు టౌన్ పరిధి లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చట్ట విరుద్ధంగా సింగిల్ నంబర్ లాటరీ నిర్వహిస్తున్న వారిపై టాస్క్ ఫోర్స్ బృందం దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో సింగిల్ నంబర్ లాటరీ నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి మొత్తం రూ.4,800 నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం, తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఇద్దరు వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న నగదుతో సహా ఒంగోలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.

# చింతలపల్లి ఎంపీటీసీ టిడిపి సభ్యురాలిగా సారే సుభద్ర దేవి ఏకగ్రీవంగా ఎన్నిక

**ప్రజా ప్రతినిధిగా ఎన్నికై ప్రజలకు సేవలు అందించాలనే సారే సుభద్ర దేవి కుటుంబ సభ్యుల కల సాకారం.**

**ఏకగ్రీవంగా ఎన్నికైన సుభద్ర దేవికి అభినందనల వెల్లువ.**





**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 27.**

కొమరోలు మండలం చింతలపల్లి ఎంపీటీసీ సభ్యురాలుగా సారే సుభద్ర దేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొమరోలు మండల పరిషత్ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారంతో ముగిసింది. దీనితో కొమరోలు మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికైన సభ్యుల పేర్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. వాటిలో కొమరోలు మండలం చింతలపల్లి ఎంపీటీసీ సభ్యురాలుగా మలికేపల్లి గ్రామానికి చెందిన మాజీ సైనికుడు సారే ఓబులేసు సతీమణి, చింతలపల్లి తెలుగుదేశం పార్టీ కన్వీనర్ సారే ఎల్లాల నాయుడు మరదలు సారే సుభద్రాదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2021 లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో చింతలపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి సారే సుభద్ర దేవి పోటీ చేశారు.అయితే ఎన్నికలలో ఆమె ఓటమి చూడడంతో ప్రజాసేవ చేయాలనే ఆమె కల సాకారం కాలేదు. అయినప్పటికీ చింతలపల్లి పంచాయతీ లోని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి మాజీ సైనికుడు సారే ఓబులేసు, ఆయన సోదరుడు సారే ఎల్లాల నాయుడు కృషి చేస్తూ వచ్చారు. కాగా ఇటీవల జరిగిన కొమరోలు మండల పరిషత్ ఎన్నికలలో భాగంగా చింతలపల్లి ఎంపీటీసీ సభ్యురాలిగా సారే సుభద్రాదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీనితో ప్రజా ప్రతినిధిగా ఎన్నికై ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల ఆదరాభిమానాలను పొందాలని సారే ఓబులేసు, సారే ఎల్లాలు నాయుడు, సారి సుభద్ర దేవి కల సాకారం అయినట్లయింది. చింతలపల్లి పంచాయతీ పరిధిలోని ప్రజలకు తమ అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన సేవలు అందించమే లక్ష్యంగా పనిచేస్తామని వారు పేర్కొన్నారు. తాను ఎంపీటీసీగా ఏకగ్రీవ ఎన్నిక అయ్యేందుకు అన్ని విధాల సహకరించిన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డికి,కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డికి, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ కు, తదితర నేతలు కార్యకర్తలకు చింతలపల్లి పంచాయతీలలోని తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలకు, ప్రజలకు సుభద్రాదేవి ధన్యవాదాలు తెలిపారు.

# నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు

**- మునిసిపల్ కమిషనర్ తుమ్మల. వెంకట కృష్ణయ్య**




**ఒంగోలు టౌన్, పెన్ పవర్ అక్టోబర్ 27**

ఒంగోలు కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ తుమ్మల. వెంకట కృష్ణయ్య ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఒంగోలు నగరపాలక సంస్థ 2వ సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై మీడియాకు వివరాలు వెల్లడించారు. ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని 62 వార్డులకు సంబంధించి మొత్తం ఓటర్ల సంఖ్య 1,92,873 కాగా, వీరిలో 92,228 మంది పురుష ఓటర్లు, 1,00,591 మంది మహిళా ఓటర్లు, 54 మంది ఇతర ఓటర్లు ఉన్నారని కమిషనర్ తెలిపారు. వీరి కోసం మొత్తం 224 పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని, ఒంగోలు నగర పాలక సంస్థ మేయర్ పదవికి 14 మంది అభ్యర్థులు, అలాగే 62 వార్డులకు వివిధ రాజకీయ పార్టీల తరపున 326 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, 25, 57, 58 డివిజన్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడగా, 323 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని వివరించారు. ?ఎన్నికల నిర్వహణకు సంబంధించి వళ్ళూరు సమీపంలోని రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, కౌంటర్లు ఏర్పాటు, వాహనాల పార్కింగ్ కు తగిన సౌకర్యాలు కల్పించామని తెలిపారు. అక్టోబర్ 31, 2026 న ఉదయం 7.00 గంటల నుంచి పోలింగ్ సామగ్రి పంపిణీ ప్రారంభమవుతుందని, నవంబర్ 01, 2026 న పోలింగ్ ముగిసిన అనంతరం పోలింగ్ సిబ్బంది, ఎన్నికల సామగ్రిని అదే ప్రాంగణంలో స్వీకరిస్తారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలోని మొదటి, రెండవ అంతస్తుల్లో స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు హాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం 500 బ్యాలెట్ బాక్సులను రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్దేశిత స్ట్రాంగ్ రూమ్ లో పోలీసు భద్రత మధ్య భద్రపరచడం జరిగిందని, వాటిని పోలింగ్ కేంద్రాలకు తరలించే వరకు పటిష్టమైన భద్రత కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణ కోసం 22 రవాణా మార్గాలను గుర్తించి, 22 మంది రూట్ అధికారులను నియమించడం జరిగిందని, వీరిని 6 జోనల్ అధికారులు సమన్వయం చేసుకుంటూ రవాణా ఏర్పాట్లను పర్యవేక్షిస్తారని, ఏపీఎస్ ఆర్టీసీ, జిల్లా రవాణా కమిషనర్ ద్వారా బస్సుల ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు సిబ్బందికి అక్టోబర్ 22 నుండి 26 వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, 538 మంది ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, అక్టోబర్ 26 న ఓట్ల లెక్కింపు సిబ్బందికి శిక్షణ నిర్వహించామని, వీరిలో 180 మంది లెక్కింపు సూపర్వైజర్లు, వారి సహాయకులు, 17 మంది రిటర్నింగ్ అధికారులు, 34 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ఉన్నారని, మొత్తం 230 మంది లెక్కింపు సిబ్బందికి శిక్షణ నిర్వహించామని పేర్కొన్నారు. అర్హులైన ఎన్నికల సిబ్బంది కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్య కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, అక్టోబర్ 27, 28, 29 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు సౌకర్యం ఉంటుందని తెలిపారు. 62 వార్డుల్లో పంపిణీ చేసేందుకు ఓటు సమాచార స్లిప్పులను బూత్ స్థాయి అధికారులకు అందజేయడం జరిగిందని, పంపిణీ అక్టోబర్ 27 న ప్రారంభమైందని, ఈ ప్రక్రియను అక్టోబర్ 28 నాటికి పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని వివరించారు. ఓటర్లు, రాజకీయ పార్టీలు తమ ఓటు, ఎన్నికల సంబంధించిన వివరాలను ఏపీఎస్ఈసీ ఓటర్ పోర్టల్ ద్వారా పరిశీలించుకోవచ్చని ఈ సౌకర్యంపై ఓటర్లకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆయన కోరారు. బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, లౌడ్ స్పీకర్ల వినియోగం, ప్రచార వాహనాలు, వేదికలు, పందిళ్ళు, బ్యానర్లు, హోర్డింగ్ లు, పోస్టర్లు తదితర కార్యక్రమాలకు సంబంధించిన పోలీసు, ట్రాఫిక్, మునిసిపల్ లేదా ఇతర శాఖల అనుమతులు అవసరమైన సందర్భాలలో అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు ముందస్తు అనుమతి పొందాలని, ప్రచారానికి వినియోగించే వాణిజ్య వాహనాలకు మునిసిపల్ కమిషనర్ అనుమతి అవసరమని, వీడియో రథాలు వంటి ప్రత్యేక వాహనాలకు సంబంధించిన రవాణా అధికారుల అనుమతి తీసుకోవాలని, అవసరమైన అనుమతుల కోసం ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో ఎన్నికల సహాయ కేంద్రం పనిచేస్తోందని, ఈ కేంద్రం ఉదయం 8.00 నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 నుండి రాత్రి 10.00 గంటల వరకు రెండు షిఫ్ట్ లలో ప్రజలకు, రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు సహాయం అందిస్తుందని, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వివేకానంద నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. చివరగా ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఎన్నికల యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని అన్ని రాజకీయ పార్టీలు, పోటీ చేస్తున్న అభ్యర్థులను కోరుతున్నామని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఎన్నికల నిబంధనలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను అందరూ తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు.

# వదంతులు,అసత్య ప్రచారాలు నమ్మవద్దు

**కిడ్నాప్ ప్రచారాలు కేవలం వదంతులు మాత్రమే.**

**వదంతులు, అసత్య ప్రచారాలు వ్యాప్తి చేసే వ్యక్తులు, సోషల్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా తదితర వాటిపై కఠిన చర్యలు.**

**కొమరోలు ఎస్సై కోట నాగేంద్రరావు.**



**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 27**

వదంతులు,అసత్య ప్రచారాలను నమ్మవద్దని కొమరోలు మండల ప్రజలకు కొమరోలు ఎస్సై కోట నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కొమరోలు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎస్సై నాగేంద్రరావు మాట్లాడుతూ కొమరోలు మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు మహిళలను కిడ్నాప్ చేశారంటూ గుర్తు తెలియని వ్యక్తి మార్కాపురం జిల్లా ఎస్పీకి సమాచారం అందించారని ఆయన చెప్పారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తాను విచారణ చేపట్టి సదరు అంశంపై కిడ్నాప్ గురైనట్లుగా జరుగుతున్న మహిళల కుటుంబానికి సంబంధించిన ప్రముఖ వ్యక్తితో ఫోన్ ద్వారా మాట్లాడి విషయం తెలియజేశానని, అయితే తమ కుటుంబ సభ్యులందరూ ఇంటి వద్దనే క్షేమంగా ఉన్నారని ఎలాంటి కిడ్నాప్ గురికాలేదని ఆయన నిర్ధారించినట్లుగా ఎస్సై చెప్పారు. అందువల్ల ఇలాంటి అసత్య ప్రచారాలు, వదంతులు నమ్మవద్దని ఎస్సై ప్రజలను కోరారు. ఎంపీటీసీ,జడ్పిటిసి, గ్రామ పంచాయతీల ఎన్నికలు ముగిసేంతవరకు మండలంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని, అందువల్ల ప్రజలు పోలీసుల సూచనలు సలహాలు పాటిస్తూ నడుచుకోవాలని ఆయన కోరారు. మండలంలో 144 సెక్షన్, పోలీస్ 30 యాక్ట్ అమల్లో ఉన్నందువల్ల పోలీసుల అనుమతి లేనిదే మైకుల వినియోగం, ప్రచారాలు,,ర్యాలీలు, సభలు నిర్వహించరాదని ఆయన చెప్పారు. అసత్య ప్రచారాలు,వదంతులు వ్యాప్తి చేసే వ్యక్తులపై, ప్రసారాలు చేసే మీడియా, సోషల్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా కు సంబంధించిన ప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అసత్య ప్రచారాలు, వదంతులకు సంబంధించిన వ్యక్తుల సమాచారాన్ని తమకు తెలియజేసి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# బాలిక హత్య అత్యంత దురదృష్టకరం

**- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు వి. గాంధీ బాబు**

**ఒంగోలు క్రైమ్, పెన్ పవర్ అక్టోబర్ 27**

ఎన్జీ పాడు మండలం చదలవాడ గ్రామములో అత్యాచారం, హత్యకు గురైన బాలిక ఘటన అత్యంత దురదృష్టకరమని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు వి. గాంధీ బాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ఎన్జీ పాడు మండలంలో అత్యాచారం, హత్యకు గురైన బాలిక కుంటుంబాన్ని పరామర్శించారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేపడుతున్నామని వి. గాంధీ బాబు తెలిపారు. ఘటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత సాక్ష్యాధారాలను సేకరించి, నిందితుడిని త్వరితగతిన పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని వి. గాంధీ బాబు తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా కేసులో పకడ్బందీగా దర్యాప్తు నిర్వహించి, సేకరించిన సాక్ష్యాధారాల ఆధారంగా న్యాయస్థానంలో సాక్ష్యాలు సమర్పించి, నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని వి. గాంధీ బాబు తెలిపారు. జిల్లా మహిళా.. శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ. పద్మ సునంద ని ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాలిక మృతి చెందిన ఘటనకు సంబంధించిన వైద్య పరీక్షల అంశాలు, ఈప్పటి వరకు చేపట్టిన చర్యలు, సంబంధిత వివరాలపై వి. గాంధీ బాబు పరిశీలించారు కమిషన్ వెంట డి.సి.పి. ఓ దినేష్ కుమార్ పాల్గొన్నారు.

# కొరిశపాడులో రెండు ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం

**మేదరమెట్ల-1, 2 స్థానాలు ఏకగ్రీవం.. తుది బరిలో 26 మంది అభ్యర్థులు.**

**24 మంది ఉపసంహరణ.. వివరాలు వెల్లడించిన అధికారులు.**





**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) అక్టోబర్ 27:**

కొరిశపాడు మండలంలో స్థానిక సంస్థల ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ మంగళవారంతో ముగిసింది. ఉపసంహరణల గడువు ముగిసే సమయానికి మండల పరిధిలో రెండు ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు అధికారికంగా వెల్లడించారు. మేదరమెట్ల-1 ఎంపీటీసీ స్థానం నుంచి రేగుల. రమాదేవి, మేదరమెట్ల-2 ఎంపీటీసీ స్థానం నుంచి హసమాముల్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఇద్దరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు కావడం విశేషం. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులకు అధికారులు అధికారిక ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

**24 నామినేషన్ల ఉపసంహరణ.. బరిలో 26 మంది..**

మండల వ్యాప్తంగా మంగళవారం నాటికి మొత్తం 24 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. రెండు స్థానాలు ఏకగ్రీవం కావడంతో పాటు ఉపసంహరణల అనంతరం ప్రస్తుతం మండలంలోని మిగిలిన స్థానాల్లో మొత్తం 26 మంది అభ్యర్థులు తుది పోటీలో మిగిలారని అధికారులు తెలిపారు.

**పార్టీల వారీగా పోటీ ఇలా..**

మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో పోటీలో ఉండగా, పి.గుడిపాడు మినహా మిగిలిన అన్ని స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు బరిలో నిలిచారు. అలాగే జనసేన పార్టీ తరపున మేదరమెట్ల-3, పి.గుడిపాడు స్థానాల నుంచి ఇద్దరు అభ్యర్థులు బరిలో ఉన్నారు. కొరిశపాడు ఎంపీటీసీ స్థానం నుంచి ఒక స్వతంత్ర అభ్యర్థి పోటీ చేస్తుండగా, సదరు అభ్యర్థికి ఎయిర్ కూలర్ గుర్తును కేటాయించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. నామినేషన్ల ఉపసంహరణల ఘట్టం ముగియడంతో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు ప్రచారానికి సిద్ధమవుతున్నారు.

# ఎమ్మెల్యే ఇంటూరి సమక్షంలో టీడీపీలోకి 8 కుటుంబాలు

**-మొగిలిచర్లలో వైసీపీకి ఎదురుదెబ్బ - కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపు**





**కందుకూరు, పెన్ పవర్, అక్టోబర్ 27:**

లింగసముద్రం మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన ఎనిమిది కుటుంబాలు మంగళవారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. కందుకూరులోని టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

**పార్టీ బలోపేతానికి కృషి చేయాలి...:** త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. గ్రామంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు.

**పార్టీలో చేరిన వారు వీరే..**

మొగిలిచర్ల గ్రామానికి చెందిన ముదిరెడ్డి మహేంద్రరెడ్డి, ముదిరెడ్డి మాధవరెడ్డి, పిచ్చపాటి కృష్ణారెడ్డి, పల్లాల మాల్యాద్రిరెడ్డి, వెన్నపూస హజరత్‌రెడ్డి, అద్దంకి ప్రసాద్, కేసనపల్లి పెద్దయ్య, నిమ్మకంటి యస్య తదితరులు టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మొగిలిచర్ల ఎంపీటీసీ అభ్యర్థి గంగాడి పద్మ, స్థానిక నాయకులు పల్లపోతు వెంగళరావు, గంగాడి నరసింహం, మాల్యాద్రి, భాగ్యం, అంగులూరి చినకొండయ్య, ఓరుపల్లి అబ్రహం, సోమినేని మహేష్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

**టిడిపిలో చేరిన సాదం నరసింహారావు...**

వలేటివారిపాలెం మండలం బడేవారిపాలెం గ్రామానికి చెందిన బీసీ నాయకులు సాదం నరసింహారావు మంగళవారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, జనసేన నాయకులు దండే శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు చనమాల శ్రీధర్ పాల్గొన్నారు.

## త్రిబుల్ ఇంజన్ సర్కారుతోనే గిద్దలూరు అభివృద్ధి..

**వైకాపా ఎత్తుగడలు ఇక చెల్లవు**

**-వైఎస్సార్ సీపీ పై ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఘాటైన వ్యాఖ్యలు..**



**గిద్దలూరు, పెన్ పవర్, అక్టోబర్ 27**

స్థానికతకు విలువనిస్తూ, ప్రాధాన్యతనిస్తూ స్థానిక అభ్యర్థులనే గెలిపించాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. నవంబర్ 1వ తేదీన జరుగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో గిద్దలూరు పురపాలక సంఘం చైర్ పర్సన్ గా కూటమి పార్టీలు బలపరిచిన బిజెపి అభ్యర్థి డా. జె వి నారాయణను, తెలుగు దేశం అభ్యర్థులుగా 24 వార్డుల్లో,జనసేన అభ్యర్థులుగా మరో నాలుగు వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఓటర్లను కోరారు. పట్టణంలోని ఎస్. ఎస్ ప్లాజాలో మంగళవారం జరిగిన ఆర్యవైశ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యాపారం కోసం గిద్దలూరుకు వచ్చినవారు స్వార్ధ ప్రయోజనాల కోసం ఎన్నికల్లో పోటీ చేశారని దీనిని ప్రజలు గుర్తించాలని,గిద్దలూరు ప్రజలు విజ్ఞులు, చైతన్య వంతులని మీ రౌడీయిజాన్ని ఇక్కడ ప్రవేశపెడతామంటే ఇక్కడి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ప్రత్యర్థి పార్టీ అభ్యర్థిని ఉద్దేశించి ఎమ్మెల్యే కీలక వ్యాఖ్యలు చేశారు. కూటమి అభ్యర్థి డాక్టర్ జె.వి నారాయణ పిల్లల వైద్యులుగా మన ప్రాంతానికి సుపరిచితులని వారిని గెలిపించడం ద్వారా స్థానికత గెలుస్తుందన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమిని గెలిపిస్తే త్రిబుల్ ఇంజన్ సర్కార్ వచ్చి అభివృద్ధి దూసుకుపోతుందన్నారు.

## మందుబాబులకు జరిమానా.. జైలు శిక్ష

**- ట్రాఫిక్ సీఐ హజరతయ్య వెల్లడి**

**ఒంగోలు క్రైమ్, పెన్ పవర్ అక్టోబర్ 27**




మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 13 మందిని మంగళవారం స్థానిక న్యాయస్థానంలో హాజరు పరిచినట్లు ఒంగోలు ట్రాఫిక్ చావా హాజరతయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. పట్టుబడిన వారిలో 11 మంది వాహనదారులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున జరిమాన, అలాగే ఇద్దరికీ మూడు రోజులు జైలు శిక్షను న్యాయస్థానం విధించినట్లు సిఐ తెలిపారు.

## అర్ధవీడు మండల 9 ఎంపీటీసి స్థానాలు టీడీపీ, జనసేన ఒకటి కైవసం

**అర్ధవీడు, పెన్ పవర్, అక్టోబర్ 27**

అర్ధవీడు మండలం 10 ఎంపీటీసీ స్థానాలు కూటమి కైవసమైంది. వెలగలపాయ టిడిపి అభ్యర్థి బి రామలక్ష్మమ్మ, యాచవరం టిడిపి ఎస్ రక్షిత రెడ్డి, మాగుటూరు టిడిపి కె నాగలక్ష్మమ్మ, కాకర్ల టిడిపి డి రమాదేవి, పెద్ద కందుకూరు టిడిపి ఎం ఆవులయ్య, దొనకొండ టిడిపి ఏ రాణెమ్మ, అర్ధవీడు టిడిపి షేక్ జిలాని, బొల్లుపల్లె టిడిపి ఎస్ చిన్న గురువయ్య, మొహద్దినపురం టిడిపి వి మహాలక్ష్మమ్మ, పాపినేని పెల్లి జనసేన కాల్వ బాల రంగయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలియజేశారు.

# కొమరోలు జడ్పిటిసి సభ్యురాలుగా ముత్తుముల హరితమ్మ ఏకగ్రీవంగా ఎన్నిక

**మాజీ జెడ్పిటిసి సభ్యులు స్వర్గీయ వీరం రెడ్డి వీర రాఘవరెడ్డి పేరు సార్ధకం చేసిన ముత్తుముల హరితమ్మ.**

**వీరం రెడ్డి, ముత్తుముల కుటుంబాలకు వన్నెతెచ్చిన హరితమ్మ.**

**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 27**



కొమరోలు మండల జడ్పిటిసి సభ్యురాలుగా ముత్తుముల హరితమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొమరోలు మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు స్వర్గీయ వీరం రెడ్డి వీర రాఘవరెడ్డి తనయ, కొమరోలు సహకార సంఘం చైర్ పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి సతీమణి ముత్తుముల హరితమ్మ కొమరోలు మండల జడ్పిటిసి స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా నామినేషన్ మార్కాపురం లోని కలెక్టర్ కార్యాలయంలో దాఖలు చేశారు. ఆమెతోపాటు వైసీపీకి చెందిన మరో ముగ్గురు మహిళలు కూడా తమ నామినేషన్ దాఖలు చేశారు. అయితే నామినేషన్ల పరిశీలనలో సాంకేతిక లోపాల కారణంగా వైసీపీ పార్టీకి చెందిన ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరస్కరించడంతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ముత్తుముల హరితమ్మ ఒక్కరే ఎన్నికల బరిలో నిలిచారు. కాగా నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారంతో ముగిసింది. దీనితో కొమరోలు జెడ్పిటిసి సభ్యురాలిగా ముత్తుముల హరితమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ముత్తుముల హరితమ్మ తండ్రి వీరం రెడ్డి వీర రాఘవరెడ్డి తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకులుగా ఉంటూ, కొమరోలు జడ్పిటిసి సభ్యులుగా పనిచేసే మండల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డారు. గత ఏడాది జనవరి 1వ తేదీన వీర రాఘవరెడ్డి మృతి చెందారు. కాగా ముత్తుముల హరితమ్మ కొమరోలు జడ్పిటిసి గా ఏకగ్రీవంగా ఎన్నికై తండ్రి వీరం రెడ్డి వీర రాఘవ రెడ్డి పేరును సార్ధకం చేశారు. తండ్రి వీర రాఘవరెడ్డి భర్త సంజీవరెడ్డి ల వలె తాను కూడా ప్రజాసేవకు అంకితమై తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి మండల అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తూ, తాను జడ్పిటిసి సభ్యురాలిగా ఎన్నిక అగుటకు అన్ని విధాలుగా సహకరించిన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, కొమరోలు సహకార సంఘం చైర్ పర్సన్ తన భర్త ముత్తుముల సంజీవరెడ్డి, తెలుగుదేశం పార్టీ కొమరోలు మండల అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ తదితర నేతలు కార్యకర్తలకు మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టి వారి ఆశయాలను నెరవేరుస్తానని హరితమ్మ తెలిపారు. కొమరోలు జడ్పిటిసి సభ్యురాలిగా ముత్తుముల హరితమ్మ ఏకగ్రీవ ఎన్నిక కావడం పట్ల మండలంలోని తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, ముత్తుముల, వీరం రెడ్డి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ హరితమ్మకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎంపీపీ పీఠం టీడీపీ కైవసం..

**పుల్లల చెరువులో టీడీపీ హవా! -15 ఎంపీటీసీ స్థానాలకు 13 ఏకగ్రీవం**

**పుల్లల చెరువు పెన్ పవర్ అక్టోబర్ 27**



పుల్లలచెరువు మండలంలో ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఆధిక్యం ప్రదర్శించింది.మండలంలోని మొత్తం 15 ఎంపీటీసీ స్థానాలకు గాను 13 స్థానాలను టీడీపీ ఏకగ్రీవంగా కైవసం చేసుకుంది.దీంతో మండల పరిషత్ అధ్యక్ష (ఎంపీపీ) పీఠం టీడీపీకి దక్కనుంది.నాయుడుపాలెం ఎంపీటీసీగా ఏకగ్రీవమైన కాకర్ల వరలక్ష్మి ఎంపీపీ పదవి దక్కనుంది.మండలంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో టీడీపీ అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.మొత్తం 15 స్థానాల్లో 13 స్థానాలు ఏకగ్రీవం కాగా, మిగిలిన రెండు స్థానాల్లో పోటీ కొనసాగనుంది.

**ఏకగ్రీవంగా ఎన్నికైన ఎంపీటీసీలు వీరే..**

చాపలమడుగు నుంచి పరిమి వెంకట రమణమ్మ, గంగవరం నుంచి వెలిగండ్ల ఏడుకొండలు, ఇసుకత్రిపురవరం-1 నుంచి మాచర్ల నాసరయ్య, ఇసుకత్రిపురవరం-2 నుంచి కాటిపల్లి దేవయ్య, కొమరోలు నుంచి కాకర్ల రమణమ్మ, మల్లపాలెం నుంచి నారు కోటేశ్వరి, మానేపల్లి నుంచి బైరెడ్డి వెంకట రమాదేవి, ముటుకుల నుంచి గద్దె రమణ, నాయుడుపాలెం నుంచి కాకర్ల వరలక్ష్మి, పుల్లలచెరువు-1 నుంచి బానావత్ చిలకాబాయి, రాచకొండ నుంచి గంధం ప్రశాంతి, శతకోడు నుంచి కోమిరిశెట్టి పెద్దకోటయ్య, ఎండ్రపల్లి నుంచి కాకర్ల కోటయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**రెండు స్థానాల్లో పోటీ..**

మండలంలోని మిగిలిన రెండు ఎంపీటీసీ స్థానాల్లో ఎన్నికల పోరు రసవత్తరంగా మారనుంది.మర్రివేముల ఎంపీటీసీ స్థానంలో టీడీపీ, జనసేన పార్టీల మధ్య పోటీ జరగనుండగా, పుల్లలచెరువు 2 ఎంపీటీసీ స్థానంలో వైఎస్సార్‌సీపీ, జనసేన అభ్యర్థులు పోటీ పడనున్నారు.

**ఎంపీపీ పీఠంపై కాకర్ల వరలక్ష్మి..!**

నాయుడుపాలెం ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికైన కాకర్ల వరలక్ష్మి ఎంపీపీగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉండటంతో మండల రాజకీయాల్లో ఆమె పేరు ప్రధానంగా వినిపిస్తోంది. 13 ఎంపీటీసీ స్థానాలను ఏకగ్రీవంగా దక్కించుకున్న టీడీపీ మండల పరిషత్‌పై పట్టు సాధించినట్లయింది.అయితే, అధికారిక ఎంపీపీ ఎన్నిక ప్రక్రియ పూర్తయిన తర్వాతే అధ్యక్ష పదవిపై తుది స్పష్టత రానుంది.మొత్తంగా పుల్లలచెరువు మండలంలో 13 ఎంపీటీసీ స్థానాలను ఏకగ్రీవంగా గెలుచుకోవడం టీడీపీకి రాజకీయంగా కలిసొచ్చే పరిణామంగా మారింది.మిగిలిన రెండు స్థానాల్లో జరిగే పోటీ ఫలితాలు ఎలా ఉండనున్నాయన్నది స్థానిక రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## ఆర్యవైశ్య సంఘం సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, సోము వీర్రాజు



**గిద్దలూరు: పెన్ పవర్ అక్టోబర్ 27**

పట్టణంలోని ఎస్.ఎస్. ప్లాజాలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి , రాష్ట్ర మాజీ బీజేపీ అధ్యక్షులు, ప్రస్తుత ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కూటమి ప్రభుత్వం బలపరిచిన మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి జె.వి. నారాయణ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గిద్దలూరు పట్టణ అభివృద్ధికి సహకరించే దిశగా తమ అమూల్యమైన ఓటును కమలం గుర్తుపై వేసి జె.వి. నారాయణ ని కౌన్సిలర్ అభ్యర్థులు 24 మంది అభ్యర్థులకు సైకిల్ గుర్తు , 4 వార్డు లలో గాజు గ్లాసు గుర్తు పై ఓటువేసి, వేయించి గెలిపించాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులను కోరారు. పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజల సహకారం అవసరమని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిద్దలూరు మున్సిపాలిటీ ఎన్నికలకు నియమించబడిన ఎన్నికల సిబ్బందికి ట్రైనింగ్ ఇచ్చిన మాస్టర్ ట్రైనర్ డాక్టర్ మెుర్రి.పిచ్చయ్య



**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 27**

గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలోని 28 వార్డులకు వార్డ్ కౌన్సిలర్, చైర్ పర్సన్ కు నవంబర్ 1న నిర్వహించనున్న ఎన్నికల సిబ్బందికి రెండో విడత శిక్షణ తరగతులు మున్సిపల్ కమిషనర్ రమణ బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరినది. ఈ ట్రైనింగ్ లో ఎన్నికల ప్రక్రియకు నియమించబడిన దాదాపు 150 మంది ఎన్నికల సిబ్బందికి ఎన్నికలకు సంబంధించిన సంపూర్ణ విషయాలను మాస్టర్ ట్రైనర్ డాక్టర్ మెుర్రి. పిచ్చయ్య వివరించారు. ఈ శిక్షణా తరగతులల్లో ప్రిసైడింగ్ ఆఫీసర్స్ మరియు ఇతర పోలింగ్ సిబ్బంది నిర్వహించవలసిన డ్యూటీలను, ఎన్నికల ప్రక్రియకు ముందు, ఎన్నికల ప్రక్రియ జరిగేటప్పుడు, ఎన్నికల ప్రక్రియ ముగింపు అనంతరం చేయవలసిన పనులను ,ఫామ్స్ పూరణ, కవర్ల వారీగా సీలింగ్ చేయవలసిన విషయాలను, బ్యాలెట్ బాక్స్ ఓపెనింగ్,షెమిలాక్, ఫుల్ లాక్ విధానాన్ని ప్రాక్టికల్గా వివరించడం జరిగినది. మాస్టర్ ట్రైనర్ గా సమర్ధవంతంగా శిక్షణా తరగతులను నిర్వహించిన డాక్టర్ మెుర్రి పిచ్చయ్యను దుశ్శాలుతో, గిఫ్ట్ తో మున్సిపల్ కమిషనర్ సన్మానించారు. కమిషనర్ ఏర్పాటు చేసిన అన్ని సదుపాయాలు మంచిగా ఉన్నాయని ఎన్నికల సిబ్బంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆఫీసు సిబ్బంది రాజారెడ్డి, రవీంద్ర, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీగా అనుమోలు సరస్వతి జడ్పిటిసిగా పూరిమిట్ల ఏమాధవి ఏకగ్రీవం





**పొన్నలూరు పెన్ పవర్ అక్టోబర్ 27**

ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగియడంతో తెలుగుదేశం పార్టీ కూటమి మండలంలో మంగళవారం 12 ఎంపీటీసీ స్థానాలకు గాను 12 ఎంపీటీసీ స్థానాలు, జడ్పిటి స్థానం ఏకగ్రీవంగా ఎన్నికైనారు. మూడు స్థానాల్లో వైసిపి అభ్యర్థులు నామినేషన్ కు తిరస్కరణకు గురికావడంతో మిగిలిన 9 స్థానాలకు వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. 12 స్థానాలు టిడిపి కైవసం చేసుకుంది. సింగరమట్లపాలెం ఎంపీటీసీ స్థానం నుండి దాసరి దత్తాత్రేయ, చెరుకూరు ఎంపీటీసీ స్థానం నుండి తన్నీరు వీరమ్మ, చెన్నుపాడు ఎంపీటీ స్థానం నుండి మాదాల శ్రీను, పొన్నలూరు నుండి కొత్తకోట పద్మ, తిమ్మపాలెం నుండి గెట్టబోయిన శారద, రావులకొల్లు నుండి అనుమోలు సరస్వతి, వెల్లటూరు నుండి పూరి మెట్ల రత్తమ్మ, భోగనంపాడు నుండి పిల్లి వెంకట కృష్ణారెడ్డి, మాలపాడు నుండి పసల వెంకట్రావు, కోటపాడు నుండి అన్నెం రోశమ్మ, చౌటపాలెం నుండి పాతూరి సుజాత, విప్పగుంట నుండి నన్నెం అలరాజు ఎంపీటీసీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు వీరిలో ఎంపీపీగా అనుమోలు సరస్వతి జడ్పిటిసి గా పూరిమిట్ల మాధవి ఎన్నికయ్యారు వీరందరికీమండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

## ఎదురాళ్లపాడు ఎంపీటీసీగా వెంకటలక్ష్మి ఏకగ్రీవం

**కొనకనమిట్ల పెన్ పవర్ అక్టోబర్ 27**

కొనకనమిట్ల మండలం ఎదురాళ్లపాడు ఎంపీటీసీ స్థానం నుంచి టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి మోరబోయిన వెంకటలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియలో వైసీపీ అభ్యర్థి నామినేషన్ ఉపసంహరించుకోవడంతో వెంకటలక్ష్మి ఎన్నిక ఏకగ్రీవమైంది.ఈ విషయాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి గోపాల్ సింగ్ నాయక్ అధికారికంగా ప్రకటించి ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.ఎదురాళ్లపాడు ఎంపీటీసీ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో పార్టీ నాయకులు,కార్యకర్తల్లో హర్షం వ్యక్తమైంది.ఈ సందర్భంగా వెంకటలక్ష్మికి టీడీపీ శ్రేణులు,గ్రామస్థులు అభినందనలు తెలిపారు.ఎంపీటీసీగా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని గ్రామస్థులు ఆకాంక్షించారు.గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పలువురు సూచించారు.



## పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా రన్ ఫర్ యూనిటీ





**మార్కాపురం పెన్ పవర్ అక్టోబర్ 27**

జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనా ఆదేశాల మేరకు పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మార్కాపురంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ సమైక్యత, దేశ సమగ్రత, సోదరభావం, సామాజిక సామరస్యాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో వారోత్సవాలు నిర్వహిస్తున్నారు.మార్కాపురం జిల్లా పోలీసు కార్యాలయం నుంచి కోర్టు సెంటర్ వరకు నిర్వహించిన ఈ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ఓఎస్డీ (అడ్మిన్) నవజ్యోతి మిశ్రా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఐకమత్యంతో మెలగాలని, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆశయాలకు అనుగుణంగా శాంతియుత, సామరస్యపూర్వక సమాజ నిర్మాణానికి కృషి చేయాలని, ముఖ్యంగా యువత జాతీయ సమైక్యతను బలోపేతం చేసే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం డీఎస్పీ నిమ్మగడ్డ సత్యనారాయణ, ఎస్బీ సీఐ మధుబాబు, డీసీఆర్బీ సీఐ శ్రీనివాసరావు, ఐటీ కోర్ సీఐ ప్రకాశరావు, ఆర్ఐ ఓ. రవికుమార్, మార్కాపురం టౌన్ ఎస్ఐ హర్షవర్ధన్ రెడ్డి, రూరల్ ఎస్ఐ శ్రీ వేమన, ఆర్ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీటీసీ జడ్పీటిసి ఏపీవోలకు శిక్షణ



**పొన్నలూరు పెన్ పవర్ అక్టోబర్ 27**

మండల పరిషత్ కార్యాలయము ఆవరణలో వెలుగు కార్యాలయంలో ఎంపీటీసీ జడ్పీటిసి ఏ పి ఓ లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి పి నాగమణి ఎంపీడీవో ఎంవోటీస్ వై వెంకటేశ్వరావు పోలింగ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాటిచెర్ల ఎంపిటిసి సభ్యురాలుగా బోనేని రమణమ్మ (టిడిపి) ఏకగ్రీవంగా ఎన్నిక.

**బోనేని రమణమ్మ కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేనీ వెంకటేశ్వర్లు యాదవ్ సతీమణి.**

**శ్రీశైలం దేవస్థానం ట్రస్టు సభ్యురాలుగా బాధ్యతలు నిర్వహిస్తున్న బోనేని రమణమ్మ.**



**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 27**

కొమరోలు మండలం తాటిచెర్ల ఎంపిటిసి సభ్యురాలిగా తెలుగుదేశం పార్టీకి చెందిన బోనేని రమణమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తాటిచెర్ల ఎంపిటిసి స్థానానికి పలువురు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే నామినేషన్లు ఉపసంహారణ గడువు మంగళవారంతో ముగిసింది. దీనితో తాటిచెర్ల ఎంపిటిసి స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన మిగిలిన అభ్యర్థులందరూ తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో బోనేని రమణమ్మ నామినేషన్ ఒక్కటే మిగిలింది. దీనితో ఎన్నికల రిటర్నింగ్ అధికారి బోనేని రమణమ్మ తాటిచెర్ల ఎంపిటిసి సభ్యురాలుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా ప్రకటించారు. బోనేని రమణమ్మ కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ సతీమణి. రమణమ్మ శ్రీశైలం దేవస్థానంలో ట్రస్ట్ సభ్యురాలుగా విధులు నిర్వహిస్తున్నారు. భర్త వెంకటేశ్వర్లు యాదవులే తాను కూడా ప్రజాసేవ చేస్తూ తాటిచెర్ల పంచాయతీ అభివృద్ధికి,ప్రజా సంక్షేమానికి,గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి,తన భర్త వెంకటేశ్వర్లు యాదవ్ సహకారంతో కృషి చేస్తానని ఆమె తెలిపారు. తాను తాటిచెర్ల ఎంపిటిసి సభ్యురాలుగా ఏకగ్రీవంగా ఎన్నిక అవుటకు సహాయ సహకారాలు అందించిన శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కి, గిద్దలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డికి, కొమరోలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొమరోలు సహకార సంఘం చైర్పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డికి, తదితర మండల స్థాయి నేతలకు, తాటిచర్ల పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలకు అభిమానులకు, కూటమి పార్టీల నేతలకు కార్యకర్తలకు రమణమ్మ ధన్యవాదాలు తెలిపారు. ఎంపిటిసి సభ్యురాలిగా ఎన్నికైన రమణమ్మను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, కృష్ణ కిషోర్ రెడ్డి,సంజీవరెడ్డి, బిజ్జం రవీంద్రారెడ్డి తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# బెదిరింపులకు భయపడేది లేదు: డాక్టర్. చింతలపూడి అశోక్ కుమార్

**'డబ్బులు ఇస్తాం.. విత్‌డ్రా చేసుకో' అంటూ ప్రలోభపెడుతున్న ఆడియోను వినిపించిన సమన్వయకర్త.**

**అద్దంకి పట్టణాభివృద్ధికి 'సప్త సంకల్పాల' ఎన్నికల ప్రణాళిక విడుదల**

**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) అక్టోబర్ 27:**

ఎన్నికల వేళ ప్రత్యర్థులు ఎన్ని బెదిరింపులకు పాల్పడినా, ప్రలోభాలు పెట్టినా ప్రజాక్షేత్రంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్. చింతలపూడి అశోక్ కుమార్ స్పష్టం చేశారు. స్థానిక పురపాలక ఎన్నికల నేపథ్యంలో అద్దంకిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ?ఈ సందర్భంగా డాక్టర్. అశోక్ కుమార్ మాట్లాడుతూ.. అద్దంకిలో టీడీపీ నాయకులు అరాచకాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. తమ పార్టీ అభ్యర్థులను కిడ్నాప్ చేయడం, బెదిరించడం, 5 నుంచి 15 లక్షల రూపాయల వరకు ఎరచూపి ప్రలోభపెట్టడం వంటి చర్యలకు దిగుతున్నారని ఆరోపించారు. ఇందుకు సంబంధించిన సంభాషణల ఆధారాలను ఆయన విలేకరుల ముందుంచారు. సంఘటనలను చిత్రీకరిస్తున్న విలేకరుల చేతుల్లోని చరవాణులను బలవంతంగా లాక్కోవడం దారుణమని, పోలీసు యంత్రాంగం కూడా ఇందుకు సహకరించడం శోచనీయమన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చింది రౌడీయిజం చేయడానికి కాదని, ఒక వైద్యుడిగా ప్రజలకు నిస్వార్థ సేవ చేయడానికేనని స్పష్టం చేశారు.



**అద్దంకి పురోభివృద్ధికి 'సప్త సంకల్పాలు'..**

అద్దంకి పట్టణ సమగ్ర అభివృద్ధిని కాంక్షిస్తూ 'సప్త సంకల్పాలు' పేరుతో రూపొందించిన ప్రత్యేక ఎన్నికల ప్రణాళికను ఆయన విడుదల చేశారు. వంద పడకల పెద్దాసుపత్రితో పాటు రక్తనిధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం, పన్నెండు లక్షల రూపాయల లోపు వార్షిక ఆదాయం ఉన్న కుటుంబాల్లోని ప్రతి ఆడపిల్లకు పదో తరగతి వరకు ఉచిత విద్య అందించడం,



పద్దెనిమిదేళ్లు నిండిన యువతులకు ఇంటి ఆడబిడ్డలా పెళ్లి కానుక ఇవ్వడం, ఇంటింటికీ తాగునీటి సరఫరా, ఎన్టీఆర్ నగర్‌ను ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దడం, భవానీ కూడలిలో రాకపోకల సమస్యను పరిష్కరించడం, పది ఎకరాల్లో అధునాతన క్రీడా ప్రాంగణం నిర్మించడం వంటి ప్రధాన హామీలను ఇందులో పొందుపరిచారు. పట్టణ ప్రగతిని కోరుకునే ప్రజలంతా ఆలోచించి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు.

# కొమరోలు మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలకు, జడ్పిటిసి స్థానానికి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక

**11 ఎంపిటిసి స్థానాలతో పాటు జడ్పిటిసి స్థానానికి ఏకగ్రీవంగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు.**

**కొమరోలు 1 ఎంపీటీసీ స్థానానికి ఏకగ్రీవంగా ఎన్నికైన సిపిఐఎం అభ్యర్థి పోసాని నాగమణి.**



**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 27.**

కొమరోలు మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలతో పాటు ఒక జడ్పిటిసి స్థానానికి సభ్యులు ఏకగ్రీవ ఎన్నికయ్యారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారంతో ముగిసింది. దీనితో ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల పేర్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. అయితే నామినేషన్ల ఉపసంహరణ అనంతరం కొమరోలు మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలలో ఒక్కొక్కరు మాత్రమే అభ్యర్థులు బరిలో నిలవడంతో వారందరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. కొమరోలు1 ఎంపీటీసీ సభ్యురాలుగా పోసాని నాగమణి, కొమరోలు 2 ఎంపీటీసీ సభ్యురాలిగా వీరం రెడ్డి లక్ష్మీ రాజా దేవి, కొమరోలు3 ఎంపీటీసీ సభ్యురాలిగా కూరాకు వెంకటసుబ్బమ్మ, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే అల్లినగరం ఎంపీటీసీ సభ్యులుగా కానెగారి రామస్వామి, రెడ్డిచర్ల ఎంపిటిసి సభ్యులుగా బిజ్జాల తిరుమలరెడ్డి, సూరవారిపల్లె ఎంపీటీసీ సభ్యులుగా వడ్డే వెంకటయ్య, ఎడమ కళ్ళు ఎంపీటీసీ సభ్యురాలిగా మూర్త రాజేశ్వరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజుపాలెం ఎంపీటీసీ సభ్యురాలిగా షేక్ మహబూబ్ బి, దద్దవాడ ఎంపిటిసి సభ్యులుగా బిజ్జం వెంకట్రామిరెడ్డి, తాటిచెర్ల ఎంపిటిసి సభ్యురాలుగా బోనేని రమణమ్మ, నల్లగుంట్ల ఎంపీటీసీ సభ్యురాలుగా మంద మార్తమ్మ, చింతలపల్లి ఎంపీటీసీ సభ్యురాలిగా సారే సుభద్ర దేవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. దీనితో కొమరోలు మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలకు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుంది.కొమరోలు మండల జడ్పిటిసి సభ్యురాలిగా ముత్తుముల హరితమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన 12 మంది ఎంపీటీసీ సభ్యులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నియామక పత్రాలు అందించి అభినందించారు. ఎంపీటీసీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన 12 మందిని కొమరోలు జడ్పిటిసి సభ్యురాలుగా ఎన్నికైన ముత్తుముల హరితమ్మను కొమరోలు సహకార సంఘం అధ్యక్షులు ముత్తుముల సంజీవరెడ్డి కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనీని వెంకటేశ్వర్లు యాదవ్, ఇడమ కళ్ళు సహకార సంఘం అధ్యక్షులుబిజ్జం రవీంద్రారెడ్డి, టిడిపి నేతలు వీరం రెడ్డి శంకర్ రెడ్డి తదితర నేతలు కార్యకర్తలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా కొమరోలు మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలు,జడ్పిటిసి స్థానాన్ని తెలుగుదేశం పార్టీ, సిపిఐ ఎం పార్టీల అభ్యర్థులు కైవసం చేసుకోవడంతో ఆ పార్టీల నేతలు కార్యకర్తలు మంగళవారం సాయంత్రం బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.

# రాజుపాలెం ఎంపీటీసీ సభ్యురాలిగా షేక్ మహబూబ్ బి ఏకగ్రీవంగా ఎన్నిక

**రాజుపాలెం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ షేక్ దాదాభాష సతీమణి మహబూబ్ బి**

**మహబూబ్ బిని అభినందించిన అధికారులు తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు**



**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 27**

కొమరోలు మండలం రాజుపాలెం ఎంపీటీసీ సభ్యురాలిగా తెలుగుదేశం పార్టీకి చెందిన షేక్ మహబూబ్ బి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజుపాలెం ఎంపిటిసి స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన పలువురు అభ్యర్థులు మంగళవారం తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో రాజుపాలెం ఎంపీటీసీ స్థానానికి ఎన్నికల బరిలో తెలుగుదేశం పార్టీకి చెందిన అభ్యర్థి షేక్ మహబూబ్ బి నామినేషన్ ఒక్కటే నిలిచింది. దీనితో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజుపాలెం ఎంపీటీసీ సభ్యురాలుగా షేక్ మహబూబ్ బి ఎన్నికైనట్లుగా ప్రకటించారు. ఎంపిటిసి సభ్యురాలుగా ఏకగ్రీవ ఎన్నికైన షేక్ మహబూబ్ బి రాజుపాలెం పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ దాదాభాష సతీమణి. తన భర్త వలె తాను కూడా రాజుపాలెం అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కృషి చేస్తానని,అందుకు రాజుపాలెం పంచాయతీలోని ప్రజలందరూ తనకు సహకరించాలని మహబూబ్ బి కోరారు. తాను రాజుపాలెం ఎంపీటీసీ సభ్యురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికలకు పూర్తి సహాయ సహకారాలు అందించిన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డికి, నియోజకవర్గాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డికి, గిద్దలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డికి, కొమరోలు సహకార సంఘం చైర్ పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డికి, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్కు, ఎడమ కళ్ళు సహకార సంఘం అధ్యక్షులు బిజ్జం రవీంద్రారెడ్డికి, రాజుపాలెం పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు మండల స్థాయి నేతలకు కార్యకర్తలకు, తన బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు అధికారులకు మహబూబ్ బి ధన్యవాదాలు తెలిపారు. ఎంపీటీసీ సభ్యురాలుగా ఏకగ్రీవంగా ఎన్నికైన మహబూబ్బిని తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు, అధికారులు, రాజుపాలెం గ్రామపంచాయతీ స్పెషల్ అధికారి ,జి. ఈరయ్య, స్వర్ణ గ్రామ సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# కొమరోలు ఎంపీటీసీ1 సభ్యురాలిగా గా సిపిఐఎం అభ్యర్థిని పోసాని నాగమణి ఏకగ్రీవంగా ఎన్నిక

**కొమరోలు మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలకు ఏకగ్రీవంగా ఎన్నికలు.**

**11 ఎంపీటీసీ స్థానాలకు టిడిపి అభ్యర్థులు,కొమరోలు 1 ఎంపీటీసీ స్థానానికి సిపిఐఎం అభ్యర్థి ఎంపిక.**

**కొమరోలు మండల పరిషత్ చరిత్రలో సిపిఐఎం అభ్యర్థి ఎంపీటీసీగా ఎన్నికై రికార్డు సృష్టించిన పోసాని నాగమణి**

**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 27**



కొమరోలు మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలలో భాగంగా కొమరోలు మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, వాటికి పలువురు టిడిపి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు అయితే కొమరోలు1 ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులతో పాటు సిపిఐఎం అభ్యర్థిగా పోసాని నాగమణి, కొమరోలు 2 ఎంపీటీసీ స్థానానికి టిడిపి అభ్యర్థులతో పాటు సిపిఐ ఎం అభ్యర్థిగా ఎంబడి రేణుక, కొమరోలు3 ఎంపీటీసీ స్థానానికి సిపిఐఎం అభ్యర్థిగా పోసాని అంజమ్మ నామినేషన్ శాఖలు చేశారు. అయితే తెలుగుదేశం పార్టీ, సిపిఐ ఎం పార్టీ నేతల మధ్య కుదిరిన రాజీ ఒప్పందమేరకు కొమరోలు ఒకటి ఎంపీటీసీ స్థానానికి నామినేషన్లు దాఖలు చేసిన టిడిపి అభ్యర్థులు మంగళవారం తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో కొమరోలు 1 ఎంపీటీసీ స్థానానికి సిపిఐఎం అభ్యర్థి పోసాని నాగమణి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. అలాగే కొమరోలు 2, కొమరోలు 3 ఎంపిటిసి స్థానాలకు సిపిఐఎం అభ్యర్థులుగా నామినేషన్లు వేసిన ఎంబటి రేణుక,పోసాని అంజమ్మ తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో కొమరోలు 2 ఎంపీటీసీ స్థానానిక వీరం రెడ్డి లక్ష్మి రాజా దేవి, కొమరోలు 3 ఎంపీటీసీ స్థానానికి కూరాకు వెంకట సుబ్బమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఇక మిగిలిన 9 ఎంపిటిసి స్థానాలకు కూడా టిడిపి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. దీనితో కొమరోలు మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలో 11 ఎంపీటీసీ స్థానాలు టిడిపి అభ్యర్థులు,ఒక ఎంపీటీసీ స్థానాన్ని సిపిఐఎం అభ్యర్థి కైవసం చేసుకున్నట్లయింది. మండల పరిషత్ చరిత్రలో ఎంపీటీసీ సభ్యురాలిగా సిపిఐఎం అభ్యర్థి విజయం సాధించడం ఇదే తొలిసారి. సిపిఐఎం అభ్యర్థి పోసాని నాగమణి ఎంపీటీసీ సభ్యురాలిగా ఎన్నికై కొమరోలు మండల పరిషత్ చరిత్రలో రికార్డు సృష్టించారు. కొమరోలు 1 ఎంపీటీసీగా పోసాని నాగమణి కావడం పట్ల ఆ పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలతో పాటు నాగమణి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పలు పార్టీల నేతలు నాగమణిని అభినందించారు.

## కిష్టంశెట్టి పల్లె 2 ఎంపీటీసీగా ముత్యాల పాటి రంగనాయకులు ఏకగ్రీవ ఎన్నిక

**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 27**

గిద్దలూరు మండలం కిష్టం శెట్టి పల్లె 2 ఎంపీటీసీగా ముత్యాల పాటి రంగనాయకులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు ఆయనకు ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ఏకగ్రీవంగా ఎన్నికైన ముత్యాల పాటి రంగనాయకులు కు పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. రంగనాయకులు మండల పరిషత్ అధ్యక్షులుగా ఎన్నిక కానున్నారు .ఈ ఎన్నిక లాంఛనమే.



## మానవత్వం చాటుకున్న డాక్టర్ షేక్ షబానా

**మానసిక వికలాంగుల చిన్నారులకు స్వీట్లు పంపిణీ**



**మార్కాపురం పెన్ పవర్ అక్టోబర్ 27**

పట్టణానికి చెందిన ప్రముఖ మైనార్టీ నాయకురాలు డాక్టర్ షేక్ షబానా జవహర్ నగర్ లోని స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ లో మానసిక వికలాంగుల చిన్నారులకు చిన్నారులకు స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. తన పుట్టినరోజును వారి మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. డాక్టర్ షబానా మాట్లాడుతూ నా పుట్టినరోజును సేవా కార్యక్రమంతో జరుపుకోవడం ఆనందంగా ఉంది. నన్ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ, ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి పలువురు ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకులు, స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు హాజరై డాక్టర్ షబానాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# నువ్వా-నేనా అనే రేంజ్‌లో.. బాపట్ల జడ్పీటీసీ..!




**విజయవాడ అక్టోబరు 27, పెన్ పవర్:** బాపట్ల జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోరు అత్యంత రసవత్తరంగా మారింది. నామినేషన్ల పర్వం ముగిసిన దరిమిలా.. జిల్లాలో ప్రధాన పార్టీల మధ్య పోటీ తీవ్రస్థాయికి చేరింది. షెడ్యూల్ ప్రకారం నవంబర్ 3న పోలింగ్ జరగనుండగా, నవంబర్ 5న ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు. ప్రస్తుతం బాపట్ల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్థానం మహిళ (జనరల్) కేటగిరీకి రిజర్వ్ అయింది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులు జిల్లా వ్యాప్తంగా ఉమ్మడిగా రంగంలోకి దిగారు.

మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో అభ్యర్థుల గెలుపు కోసం ముమ్మరంగా సమీక్షలు, ప్రచారాలు నిర్వహిస్తున్నారు. గత 2021 పరిషత్ ఎన్నికల్లో నాటి గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలోని బాపట్ల మండలాల్లో వైఎస్సార్‌సీపీ ఏకపక్ష విజయం సాధించింది. ఈసారి కూడా స్థానిక పట్టును నిలుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి వంటి కీలక నేతల ఆధ్వర్యంలో పార్టీ గట్టి పోటీని ఇస్తోంది. ఇక, నిజాంపట్నం, నగరం, చెరుకుపల్లి వంటి స్థానాల్లో వైఎస్ షర్మిల నాయకత్వంలోని కాంగ్రెస్ అభ్యర్థులు కూడా నామినేషన్లు వేసి త్రిముఖ పోరుకు ప్రయత్నిస్తున్నారు.

నామినేషన్ల ప్రక్రియలో ప్రధానంగా టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిలో సీట్ల సర్దుబాటు కుదిరినప్పటికీ, ఆశావహులు ఎక్కువ సంఖ్యలో ఉండటంతో కొన్ని స్థానాల్లో రెబల్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. వీరిని బుజ్జగించేం దుకు కూటమి నేతలు తీవ్ర ప్రయత్నాలు చేశారురు, రెబల్స్ బరిలో ఉంటే అధికారిక అభ్యర్థుల ఓట్లకు గండిపడే ప్రమాదం ఉంది. అయితే.. కొందరు వెనక్కి తగ్గినా.. మరింత మంది మాత్రం ఇంకా కొనసాగుతున్నారు. దీంతో వారిని బుజ్జగించేందుకు మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావులు ప్రయత్నాలు చేస్తున్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో పట్టు సాధించేందుకు స్థానిక అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకునేందుకు వివిధ మార్గాలను అన్వేషిస్తున్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం అభ్యర్థులు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లకూడదని ఆంక్షలు విధిం చినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఒప్పందాలు, రాయబారాలు జోరుగా సాగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా టీడీపీ, వైసీపీల్లో తటస్థ ఓటరును ఆకట్టుకునేందుకు ప్రయత్నాలుముమ్మరంగా సాగుతున్నాయి. అయితే.. ఎవరి ధీమా వారిదే అన్నట్టుగా కనిపిస్తోంది. ఎవరూ వెనక్కి తగ్గకుండా ప్రచార పర్వంలో దూసుకుపోతున్నారు

# తాడోపేడో తేల్చుకునేలా జగన్..
## పులివెందుల పరిణామాలతో తీవ్ర నిర్ణయం!

**విజయవాడ అక్టోబరు 27, పెన్ పవర్:** స్థానిక ఎన్నికల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలపై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ రెడ్డి గట్టి నిర్ణయం తీసుకున్నారా? తన సొంత నియోజకవర్గం, దశాబ్దాలుగా వైఎస్ కంచుకోటగా ఉన్న పులివెందులలో పార్టీ అభ్యర్థులు నామినేషన్లు వేయలేకపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారా? అంటే ఔను అన్న సమాధానమే లభిస్తోంది. పులివెందులలో పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు మంగళవారం వచ్చిన జగన్ రెడ్డి కూటమి ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవాలనే నిర్ణయానికి వచ్చినట్లు చెబుతున్నారు. దీంతో ఎన్నికల రోజు తాను పులివెందుల వస్తానని, ఎవరు వస్తారో రమ్మంటూ సవాల్ చేశారని అంటున్నారు.రాష్ట్రంలో స్థానిక ఎన్నికల వేడి రోజురోజుకు వేడెక్కుతోంది. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో ప్రతిపక్షం వైసీపీకి ఏమాత్రం అనుకూలమైన పరిస్థితులు లేకపోవడాన్ని ఆ పార్టీ తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ విషయంలో ప్రభుత్వాన్ని ఢీకొట్టడానికి ఎంతవరకైనా వెళ్లాలని నిర్ణయం తీసుకుందని అంటున్నారు. మంగళవారం పులివెందుల నియోజకవర్గంలో పర్యటించిన మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఈ దిశగా సంకేతాలిచ్చారని అంటున్నారు. పులివెందులలో సౌండ్ చేస్తే, రాష్ట్రమంతా మోగాలి. ప్రభుత్వం తుడిచిపెట్టుకుపోవాలని కేడర్ కు పిలుపునిచ్చిన మాజీ సీఎం.. తన వాళ్లు (వైసీపీ కార్యకర్తలు)పై చేయి వేస్తే తనపై వేసినట్లేనని గుర్తించుకోవాలని పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు.మాజీ సీఎం జగన్మోహనరెడ్డి వ్యాఖ్యలు బట్టి చూస్తే మున్సిపల్ ఎన్నికల్లో చావోరేవో తేల్చుకోవాలని వైసీపీ నిర్ణయించుకున్నట్లుగా భావిస్తున్నారు. పులివెందులలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన జగన్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో చోటుచేసుకున్న పరిణామాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నామినేషన్లు అడ్డుకున్నారని, మహిళలపై దాడులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తలు



రెండేళ్లు ఓపిక పట్టాలని, వచ్చేది జగన్ ప్రభుత్వమే అంటూ భరోసా ఇచ్చారు. జగన్ 2.0 ప్రభుత్వంలో కార్యకర్తలకే ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం కూటమికి అనుకూలంగా పనిచేసిన అధికారులు అందరిపైనా చర్యలు తీసుకుంటాం, రిటైర్ అయినా వదిలిపెట్టమని హెచ్చరించారు. మొత్తానికి పులివెందులలో సగానికి పైగా వార్డులు ఏకగ్రీవం అవడాన్ని మాజీ సీఎం జగన్ రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారని అంటున్నారు. నామినేషన్లు వేయడానికి పార్టీ అభ్యర్థులు ఉన్నప్పటికి బలవంతంగా ఏకగ్రీవాలు చేసుకున్నారని జగన్ రెడ్డి అభిప్రాయపడుతున్నారు. దీంతో పులివెందుల మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికలో తమ సత్తా ఏంటో చూపాలని భావిస్తున్నారని అంటున్నారు. పులివెందుల మున్సిపాలిటీ చైర్ పర్సన్ అభ్యర్థిగా జగన్ రెడ్డి పిన్ని లలితమ్మ పోటీ చేస్తున్నారు. దీంతో ఆమెను ఎట్టి పరిస్థితుల్లోనూ గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అంటున్నారు. ఆ కారణంగా తానే స్వయంగా రంగంలో దిగాలని నిర్ణయించుకున్నట్లు చెబుతున్నారు. పోలింగ్ రోజు పులివెందుల వస్తానని, ఓటు వేస్తానని చెబుతున్న మాజీ సీఎం జగన్ రెడ్డి ఆ రోజు పోలీసులు దుందుడుకు చర్యలకు పాల్పడకూడదని ముందే వార్నింగ్ ఇచ్చారని అంటున్నారు. దీంతో పులివెందుల రాజకీయాలు హైటెన్షన్ గా మారుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# కాకినాడకు GD 10 అలర్ట్.. అసలేంటి హెచ్చరిక

**విజయవాడ అక్టోబరు 27, పెన్ పవర్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అతి తీవ్ర తుఫాన్ అర్నబ్ ఆంధ్రప్రదేశ్ ను వణికిస్తోంది. ఇంతకు ముందు ఎన్నడూ లేనివిధంగా కోస్తా తీరంలోని కాకినాడ పోర్టులో 10వ నంబరు హెచ్చరిక జారీ చేశారు. దీనిని గ్రేట్ డేంజర్ సిగ్నల్ 10గా పరిగణిస్తున్నారు. సహజంగా తుపాను హెచ్చరికలు 1 నుంచి మొదలుపెడతారు. ఒకటో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేసినప్పుడు అప్రమత్తం అవ్వాలని హెచ్చరించినట్లుగా భావించాలని నిపుణులు చెబుతున్నారు. ఒకటి నుంచి నెంబరు పెరుగుతున్న కొద్దీ ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్నట్లుగా భావించాలి. ఇలా 11వ నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేస్తే పరిస్థితి పూర్తిగా చేయిదాటినట్లుగా భావించాలని అంటున్నారు.

అయితే ఇప్పుడు ఏపీలో కాకినాడ పోర్టుకు 10వ నంబరు హెచ్చరిక, విశాఖపట్నం, గంగవరం పోర్టులకు 9వ నెంబరు హెచ్చరిక జారీ చేయడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. తుఫాన్ తీరానికి సమీపించిన కొద్దీ మరింత భయం ఎక్కువవుతోంది. దీంతో ప్రభుత్వం కూడా అత్యంత అప్రమత్తమైందని అంటున్నారు. సముద్రంలో తుఫానులు, తీవ్ర వాయుగుండాలు ఏర్పడినప్పుడు తీరప్రాంత ప్రజలను, ఓడరేవులు, మత్స్యకారులను అప్రమత్తం చేయడానికి భారత వాతావరణ శాఖ (×వీణ) ఈ ప్రమాద హెచ్చరికలను జారీ చేస్తుంది. 1 నుంచి 11 నెంబర్ల వరకు ఉన్న ప్రమాద హెచ్చరికల ఉద్దేశం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**1వ నంబరు ప్రమాద హెచ్చరిక – దూరంగా ముప్పు**

సముద్రంలో గాలి వేగంతో కూడిన గాలులు వీస్తున్నాయని, వాయుగుండం ఏర్పడే సంకేతాలు ఉన్నాయని 1వ నంబరు ప్రమాద హెచ్చరిక తెలియజేస్తుంది. అయితే ఈ ప్రభావం పోర్టుకు చాలా దూరంలో ఉంటుంది. దీనివల్ల ఓడ రేవులు, తీరప్రాంతాలకు తక్షణ ప్రమాదమేమీ ఉండదు కానీ, వాతావరణంలో మార్పులు మొదలయ్యాయని అర్థం చేసుకోవాల్సివుంటుంది.

**2వ నంబరు – దూరంగా తీవ్ర ముప్పు**

సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం లేదా వాయుగుండం తుఫానుగా మారినప్పుడు ఈ హెచ్చరికను జారీ చేస్తారు. తుఫాను ఇంకా ఓడరేవుకు దూరంగానే ఉన్నప్పటికీ, సముద్రంలో ప్రయాణించే నౌకలకు కొత్తగా ఓడరేవును విడిచి వెళ్లే ఓడలకు ముందస్తు సమాచారం అందించడం దీని ముఖ్య ఉద్దేశంగా చెబుతున్నారు.

**3వ నంబరు – స్థానికంగా ముప్పు**

తుఫాను కారణంగా ఓడరేవు పరిసర ప్రాంతాల్లో వాతావరణం అల్లకల్లోలంగా మారే అవకాశం ఉన్నప్పుడు ఈ సంకేతాన్ని ఇస్తారు. స్థానికంగా ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని, రేవులోని చిన్న ఓడలు, పడవలు అప్రమత్తంగా ఉండాలని ఇది హెచ్చరిస్తుంది.

**4వ నంబరు – స్థానిక ప్రమాదం**

సముద్రంలో తుఫాను తీవ్రమై, సదరు ఓడరేవుపై నేరుగా ప్రభావం చూపబోతోందని 4వ నంబరు హెచ్చరిక సూచిస్తుంది. అయితే ఈ తుఫాను ఇంకా తీరం దాటే పరిస్థితికి వచ్చిందా లేదా అనేది స్పష్టత లేని సమయంలో, రేవులోని నౌకలు అత్యంత అప్రమత్తంగా ఉండటానికి ఈ సిగ్నల్ ఎగురవేస్తారు.

**5వ నంబరు – ఎడమ వైపు తీరం దాటే ప్రమాదం**

సాధారణ తుఫాను తీరాన్ని సమీపించి, సదరు ఓడరేవుకు ఎడమ వైపున తీరం దాటే అవకాశం ఉన్నప్పుడు 5వ నంబరు హెచ్చరికను జారీ చేస్తారు. దీనివల్ల ఆ పోర్టు ప్రాంతంలో బలమైన ఈదురు గాలులు, భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉంటుంది.

**6వ నంబరు కుడి వైపు తీరం దాటే ప్రమాదం**

సాధారణ తుఫాను సదరు ఓడరేవుకు కుడి వైపున తీరం దాటబోతోందని ఈ హెచ్చరిక సూచిస్తుంది. 5వ నంబరు లాగే ఇది కూడా తీవ్రమైన గాలి, వర్షాల ప్రమాదాన్ని సూచిస్తుంది, కాకపోతే తుఫాను దిశ పోర్టుకు కుడివైపుగా ఉంటుంది.

**7వ నంబరు – నేరుగా ప్రమాదం**

తుఫాను సదరు ఓడరేవుకు అత్యంత సమీపంలో లేదా నేరుగా ఆ పోర్టు మీదుగానే తీరం దాటే అవకాశం ఉన్నప్పుడు 7వ నంబరు ప్రమాద హెచ్చరికను ఇస్తారు. ఈ సమయంలో ఓడరేవు పరిసరాల్లో భారీ నష్టం జరిగే అవకాశం ఉన్నందున అత్యంత అప్రమత్తత అవసరం.

8వ నంబరు – ఎడమ వైపు తీవ్ర తుఫాను

ఇది "గ్రేట్ డేంజర్" (తీవ్ర ప్రమాదం) కేటగిరీకి చెందుతుంది. అతి తీవ్రమైన తుఫాను ఆ ఓడరేవుకు ఎడమ వైపున తీరం దాటబోతోందని 8వ నంబరు హెచ్చరిక చెబుతుంది. ఈ సమయంలో గంటకు 100 కిలోమీటర్లకు పైగా వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెబుతున్నారు. తీవ్ర ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే ముప్పు ఉండే సమయంలో 8వ నంబరు హెచ్చరిక జారీ చేస్తారు.

**9వ నంబరు కుడి వైపు తీవ్ర తుఫాను**

అత్యంత బలమైన తీవ్రమైన తుఫాను ఓడరేవుకు కుడి వైపున తీరం దాటే అవకాశం ఉన్నప్పుడు 9వ నంబరు హెచ్చరిక జారీ చేస్తారు. ఇది సముద్రం ఉప్పొంగడం, వినాశకరమైన గాలులు వీచడం వంటి తీవ్ర ముప్పును సూచిస్తుంది.

**10వ నంబరు – అత్యంత వినాశకర ప్రమాదం**

అత్యంత తీవ్రమైన తుఫాను సదరు ఓడరేవు మీదుగా లేదా దానికి అత్యంత సమీపంలో తీరం దాటబోతోందని 10వ నంబరు ప్రమాద హెచ్చరిక (+ఴ10) సూచిస్తుంది. ఇది అత్యంత ప్రాణాంతకమైన పరిస్థితి. రాక్షస అలలు, అత్యంత తీవ్ర వేగంతో కూడిన గాలులు వీస్తాయి. రేవు కార్యకలాపాలు పూర్తిగా నిలిపివేసి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తారు. ప్రస్తుతం కాకినాడ పోర్టుకు ఈ హెచ్చరికే జారీ అయింది.

**11వ నంబరు – సమాచార వ్యవస్థ వైఫల్యం**

వాతావరణ కేంద్రంతో ఓడరేవుకు ఉన్న టెలికమ్యూనికేషన్, రేడియో లేదా అన్ని రకాల సమాచార వ్యవస్థలు పూర్తిగా విచ్ఛిన్నమైనప్పుడు ఈ చివరి హెచ్చరికను ఎగురవేస్తారు. తుఫాను అత్యంత వినాశకరంగా మారినప్పుడు బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయినప్పుడు అత్యంత తీవ్ర అత్యవసర పరిస్థితిని సూచించడానికి దీనిని ఉపయోగిస్తారు. ప్రస్తుతం అర్నబ్ తుఫాను ఈ ప్రమాద హెచ్చరికకు దగ్గరగా భయపెడుతోందని అంటున్నారు. దీంతో ప్రభుత్వం ప్రతి గంటకు పరిస్థితిని సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటోందని అంటున్నారు.

ముఖ్యమైన విషయం: ఈ హెచ్చరికలు ప్రధానంగా ఓడరేవుల్లో నౌకాయాన భద్రత కోసం ఉపయోగిస్తారు. వీటిని ప్రజల కోసం జారీ చేసే సాధారణ వాతావరణ హెచ్చరికలతో కలపకూడదు. అలాగే ప్రతి నంబరు ప్రమాద తీవ్రతను మాత్రమే వరుసగా పెంచుతుందని భావించకూడదు; కొన్ని సంకేతాలు తుఫాను దిశ, పోర్టుతో దాని సంబంధాన్ని సూచిస్తాయి. ప్రస్తుత హెచ్చరికల కోసం భారత వాతావరణ శాఖ (×వీణ), సంబంధిత పోర్టు అధికారుల అధికారిక ప్రకటనలను పరిశీలించాలి.

# టీడీపీలో చేరిపోయిన పేట మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి !

**గుంటూరు, అక్టోబరు 27, పెన్ పవర్:** పల్నాడు రాజకీయాల్లో మాజీ మంత్రి విడదల రజిని రాజకీయం నవ్వులపాలైంది. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల వేళ.. పోలీసులు తనను కింద పడేశారని, అడ్డుకున్నారని ఒక పెద్ద సెంటిమెంట్ డ్రామాకు తెరతీసిన ఆమె, ఇంట్లోనే కూర్చుని పరామర్శల రాజకీయం చేస్తున్నారు. సానుభూతి పొందేందుకు వైఎస్సార్‌సీపీ ముఖ్య నేతలందరినీ తన వద్దకు పరామర్శలకు పిలిపించుకుంటూ లైవ్ కవరేజీలతో రచ్చ చేశారు. అయితే రజిని ఈ పరామర్శల పర్వంలో మునిగి తేలుతున్న సమయంలోనే, క్షేత్రస్థాయిలో పార్టీకి జరగాల్సిన అసలు నష్టం జరిగిపోయింది.విడదల రజిని ఒకవైపు సెంటిమెంట్ పొలిటికల్ గేమ్ ఆడుతుంటే,మరొకవైపు ఆమె ఎంతో నమ్మకంగా బరిలో నిలిపిన అభ్యర్థులే ఇదే సందు అనుకుని సైలెంట్‌గా గోడ దూకేశారు. చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా రజిని ప్రతిపాదించిన కరీమూన్ ఏకంగా వైఎస్సార్‌సీపీకి హ్యాండ్ ఇచ్చి తెలుగుదేశం పార్టీ కండువా కప్పేసుకున్నారు. అంతేకాకుండా, టిడిపి అభ్యర్థి గెలుపు కోసం స్వయంగా ప్రచారంలోకి దిగడం వైఎస్సార్‌సీపీ శ్రేణులను కోలుకోలేని దెబ్బతీసింది.మున్సిపల్ ఎన్నికల్లో కరీమూన్‌తో నామినేషన్ వేయించడం, అది ఉపసంహరణ కాకుండా చూసుకోవడం వరకే విడదల రజిని శ్రద్ధ చూపించారు. కానీ, సదరు నాయకురాలు తమ వైపే ఉందా లేదా, క్షేత్రస్థాయిలో పార్టీకి విధేయంగా ఉందా అనే విషయాన్ని గమనించడంలో రజిని ఘోరంగా విఫలమయ్యారు. పోటీ నుంచి ఉపసంహరించుకోకుండా జాగ్రత్తపడిన రజిని, కరీమూన్ టిడిపిలోకి క్యూ కట్టకుండా మాత్రం ఆపలేకపోయారు. దీంతో వైఎస్సార్‌సీపీ అధిష్టానం ఇచ్చిన బాధ్యతలను నెరవేర్చడంలో ఆమె అసమర్థత మరోసారి బయటపడింది.పోలీసులతో వివాదాన్ని ఆసరాగా చేసుకుని విక్టిమ్ కార్డ్ ఉపయోగించి రాజకీయ లబ్ధి పొందాలనుకున్న విడదల రజిని వ్యూహం తుస్సుమంది. ఒకవైపు తాను ఇంట్లో కూర్చుని సెంటిమెంట్ డ్రామాలతో కాలక్షేపం చేస్తుంటే, తన చేతుల మీదుగా టికెట్ పొందిన కీలక అభ్యర్థే ప్రత్యర్థి కూటమిలో చేరి ప్రచారం చేసుకోవడం రజిని రాజకీయ భవిష్యత్తు దెబ్బేసింది. సొంత నియోజకవర్గంలోనే అభ్యర్థులను కాపాడుకోలేని నాయకురాలు రాష్ట్రస్థాయిలో వైఎస్సార్‌సీపీని ఏం నడిపిస్తుందంటూ సొంత పార్టీ కేడరే పెదవి విరుస్తోంది

**ఒంగోలులో ఎన్నికల బరిలో జెన్ జీ.**

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల నగరా మోగిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ముందుగా పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించనున్నారు. నవంబర్ 1న 100 అర్బన్ లోకల్ బాడీల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ పూర్తి కాగా.. అభ్యర్థులు ప్రచారంలో నిమగ్నం అయ్యారు. స్థానిక ఎన్నికల్లో పోటీకి జెన్ జీ యువత కూడా ఆసక్తి కనబరుస్తోంది. ఒంగోలులో 24 ఏళ్ల చావలి చర్విత కార్పొరేటర్‌గా పోటీ చేస్తున్నారు.ఎంటెక్ చదివిన చర్విత ఉద్యోగం చేసుకొందామని భావించకుండా.. రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఒంగోలు 27వ డివిజన్ నుంచి కూటమి తరఫున టీడీపీ అభ్యర్థిగా ఆమె నామినేషన్ దాఖలు చేశారు. ఈ డివిజన్ బీసీ మహిళకు రిజర్వ్ కావడంతో.. యాదవ సామాజికవర్గానికి చెందిన ఆమె బరిలో నిలిచారు. ఆమె ఎస్ఆర్ఎం ఇన్‌స్టిట్యూట్ సైన్స్ అండ్ టెక్నాలజీలో చదువుకున్నారు.తమది రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం అన్న చర్విత.. తన తాతయ్య చావలి కృష్ణయ్య గతంలో కౌన్సిలర్‌గా పని చేశారన్నారు. తమ కుటుంబానికి టీడీపీతో 40 ఏళ్లకుపైగా అనుబంధం ఉందన్నారు. తన అమ్మమ్మ తేళ్లకుల అనంతమ్మ ప్రస్తుతం అన్నవరం దేవస్థానం బోర్డు డైరెక్టర్‌గా పని చేస్తున్నారన్నారు. వీళ్ల స్ఫూర్తితోనే తాను చదువు పూర్తయ్యాక రాజకీయాల్లోకి అడుగుపెట్టానన్నారు. తనకు టికెట్ రావడానికి ఎమ్మెల్యే దామరచర్ల జనార్ధన్ కారణమని చర్విత చెప్పారు. 27వ డివిజన్‌ను ఒంగోలులోనే ది బెస్ట్ డివిజన్‌గా నిలుపుతానన్నారు. ప్రజలకు ఏం చేస్తే బాగుంటుందనేది తాను నిత్యం ఆలోచిస్తుంటానన్నారు.ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా టీడీపీకి చెందిన నల్లమిల్లి శ్రీశిల్ప బరిలోకి దిగారు. వైసీపీ తరఫున ఆర్యవైశ్య కార్పొరేషన్ మాజీ చైర్మన్ కుప్పం ప్రసాద్ బరిలో ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే ఈదర హరిబాబు ఇండిపెండెంట్ మేయర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయగా.. ఆయన నామినేషన్ తిరస్కరణకు గురైంది. అధికారుల తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎన్నికల బరిలో నుంచి తన పేరును తొలగించారని, తనకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లభించకపోతే న్యాయపోరాటానికి దిగుతానని ఆయన హెచ్చరించారు.2021లో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఒంగోలు కార్పొరేషన్‌ను వైసీపీ గెలుచుకుంది. వైసీపీ 41, టీడీపీ 6, జనసేన 1, స్వతంత్రులు రెండు స్థానాల్లో గెలిచారు. అయితే 2024 ఎన్నికల తర్వాత ఎమ్మెల్యే దామచర్ల సమక్షంలో మేయర్, డిప్యూటీ మేయర్ సహా 17 మంది కార్పొరేటర్లు టీడీపీలో చేరారు. దీంతో ఈ కార్పొరేషన్ టీడీపీ వశమైంది.

# వైసీపీ అభ్యర్థులకు ఆర్థికకష్టాలు

**కర్నూలు, అక్టోబరు 27, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ మొదలైన నాటి నుంచీ కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వైఖరి, ఇప్పుడు క్షేత్రస్థాయి క్యాడర్‌ను తీవ్ర గందరగో ళంలోకి నెట్టేసింది. "రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిపోతోంది, తమ అభ్యర్థులను నామినేషన్లు వేయనివ్వడం లేదు అంటూ గవర్నర్‌కు ఫిర్యాదులు, మీడియా ముందు ప్రెస్‌మీట్లతో నానా హంగామా సృష్టించిన పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. తీరా ఎన్నికల రణక్షేత్రం వేడెక్కుతున్న తరుణంలో యథావిధిగా బెంగళూరు ప్యాలెస్‌కు వెళ్లిపోయారు. అధినేత చేసిన ఆరోపణలకు పూర్తి భిన్నంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90 శాతానికి పైగా స్థానాల్లో వైసీపీ అభ్యర్థులు యథేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేయడం, ఒకవైపు అసత్య ప్రచారాన్ని బట్టబయలు చేస్తూనే, మరోవైపు నాయకత్వ చిత్తశుద్ధిని ప్రశ్నార్థకం చేస్తోంది.స్థానిక ఎన్నికల్లో ఎవరైనా ప్రత్యర్థులకు స్థానాలు ఏకగ్రీవం చేస్తే, భవిష్యత్ అసెంబ్లీ , సార్వత్రిక ఎన్నికల్లో వారికి ఎట్టిపరిస్థితుల్లోనూ పార్టీ టికెట్లు ఇచ్చేది లేదని జగన్ స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. దీంతో తమ రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు కొందరు, మరికొందరు స్థానిక టీడీపీ నేతలతో తెరవెనుక చర్చలు జరిపి వ్యక్తిగత ప్రయోజనాలు , హామీలు పొందే వ్యూహంతో నామినేషన్లు వేయించినట్లు స్పష్టమవుతోంది. నామినేషన్ల సంఖ్య భారీగానే కనిపించినప్పటికీ, అందులో ప్రజాబలంతో పాటు అంతర్గత బేరసారాల వ్యూహాలే ఎక్కువ పాత్ర పోషించాయన్న వాదన బలంగా వినిపిస్తోంది.నామినేషన్లు వేయడం ఒక ఎత్తైతే, ఆ తర్వాత సీరియస్‌గా బరిలో నిలబడి ప్రజల్లోకి వెళ్లాలనుకున్న అసలైన క్యాడర్ పరిస్థితి మాత్రం దయనీయంగా మారిపోయింది. పోరుబాట పట్టిన అభ్యర్థులను వెనకుండి నడిపించే నాథుడే కరువయ్యారు. అధికారంలో ఉన్నప్పుడు అన్నీ అనుభవించి, కోట్లాది రూపాయల పదవులు అనుభవించిన జిల్లా స్థాయి ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ఇప్పుడు ముఖం చాటేశారు. తమ సొంత ఇలాకాల్లో సైతం ఎన్నికల ఖర్చులకు రూపాయి విదల్చకుండా చేతులెత్తేశారు. కనీసం బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోవడానికి, రోజువారీ ప్రచార రథాలు, కరపత్రాల ముద్రణకు కూడా జిల్లా నాయకత్వం నుంచి నయాపైసా ఆర్థిక సాయం అందకపోవడంతో క్షేత్రస్థాయి నాయకులు దిక్కుతోచని స్థితిలో ఒంటరి పోరాటం చేయాల్సి వస్తోంది.ముఖ్యంగా ప్రతిష్ఠాత్మక నగరాలైన విజయవాడ, విశాఖపట్నం, కడప వంటి మున్సిపల్ కార్పొరేషన్లలో పార్టీ తరఫున మేయర్ రేసులో నిలిచిన అభ్యర్థుల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. కార్పొరేషన్ స్థాయి ప్రచారం అంటే లక్షల్లో, కోట్లల్లో ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో ఆర్థికంగా దెబ్బతిన్న అభ్యర్థులు సొంత జేబుల్లోంచి నిధులు పెట్టే సాహసం చేయలేకపోతున్నారు. అటు పార్టీ పెద్దల నుంచి ఎటువంటి చేయూత లభించడం లేదు. దీనితో వీధుల్లో నామమాత్రపు మైకులతో తిరుగుతూ ప్రచారం చేస్తున్నామా లేదా అన్నట్లుగా కాలం వెళ్లదీస్తున్నారు. అధిష్ఠానం బెంగళూరులో కూర్చుని సోషల్ మీడియా ట్వీట్లతో సరిపెడుతుంటే, క్షేత్రస్థాయిలో తాము ఎందుకు బలపడాలన్న అసహనం అభ్యర్థుల్లో పెల్లుబుకుతోంది.ఈ ఆర్థిక స్తోమత లేమి, నాయకత్వపు అలసత్వం వెరసి చివరికి చాలా చోట్ల వైసీపీ అభ్యర్థులు అధికార కూటమి నేతలతో లాలూచీ పడే దిశగా అడుగులు వేయిస్తోంది. గెలిచే అవకాశాలు లేనప్పుడు సొంత ఆస్తులు అమ్ముకుని ఎన్నికల్లో తగలబెట్టడం కంటే.. అధికార పక్షంతో ఏదో ఒక రూపంలో సర్దుబాటు చేసుకుని నిశ్శబ్దంగా ఉండటమే శ్రేయస్కరమని పలువురు కౌన్సిలర్, కార్పొరేటర్ అభ్యర్థులు నిర్ణయించుకుంటున్నారు. ఎన్నికలను కేవలం రాజకీయ ప్రతీకార ప్రకటనలకే పరిమితం చేసి, పోరాడే సైనికులకు కవచాన్ని, ఆయుధాలను అందించని అధిష్ఠాన వైఖరి వల్లే ఈ పరిస్థితి దాపురించింది.




- కివీస్‌పై మూడో టీ20లో టీమిండియా ఘన విజయం
- యంగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ 38 బంతుల్లోనే 113 పరుగులు
- పవర్‌ప్లేలో 118 పరుగులు చేసి ప్రపంచ రికార్డు సృష్టించిన భారత్
- ఈ విజయంతో 3-0 తేడాతో టీ20 సిరీస్‌ను కైవసం చేసుకున్న టీమిండియా
- భారీ లక్ష్యాన్ని కేవలం 13.2 ఓవర్లలోనే ఛేదించిన భారత జట్టు

న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20లో యంగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. పరుగుల సునామీ సృష్టిస్తూ కేవలం 38 బంతుల్లోనే 9 ఫోర్లు, 11 సిక్సర్ల సహాయంతో 113 పరుగులు చేయగా, టీమిండియా మరపురాని విజయాన్ని అందుకుంది. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే 3-0 తేడాతో

భారత్ కైవసం చేసుకుంది. కివీస్ నిర్దేశించిన 199 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత బ్యాటర్లు ఊది పారేశారు. అభిషేక్ శర్మ ఆకాశమే హద్దుగా చెలరేగడంతో ఈ భారీ స్కోరు కూడా చిన్నబోయింది. ఈ పోరులో భారత్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోగా.. న్యూజిలాండ్ బ్యాటర్లు మెరుగైన ఆటతీరు కనబర్చారు. డారిల్ మిచెల్ (52 బంతుల్లో 89 నాటౌట్), ఫిన్ అలెన్ (25 బంతుల్లో 40) మెరుపు ఇన్నింగ్స్‌లతో ఆతిథ్య నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 198 పరుగుల భారీ స్కోరు సాధించింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, అక్షర్ పటేల్, నితీశ్ రెడ్డి తలో వికెట్ పడగొట్టారు. అనంతరం 199 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా ఆరంభం నుంచే ఎదురుదాడికి దిగింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ (19 బంతుల్లో 45) కివీస్ బౌలర్లను ఊచకోత కోశారు. వీరిద్దరూ పవర్‌ప్లేలోనే టీ20 క్రికెట్‌లో సరికొత్త ప్రపంచ రికార్డు సృష్టించారు. తొలి 6 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా 118 పరుగులు జోడించారు.

ఇది టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో అత్యధిక పవర్‌ప్లే స్కోరు కావడం విశేషం. ఈ క్రమంలో రొమేనియా (116/0) రికార్డును భారత్ బద్దలుకొట్టింది. కేవలం 2.2 ఓవర్లలోనే 50 పరుగులు, 5 ఓవర్లలోనే 100 పరుగులు పూర్తి చేసి పలు రికార్డులను తమ ఖాతాలో వేసుకుంది. తొలి వికెట్‌కు 133 పరుగుల భాగస్వామ్యం తర్వాత వైభవ్ ఔటైనా, అభిషేక్ తన జోరు కొనసాగించాడు. విధ్వంసకర ఇన్నింగ్స్‌తో 35 బంతుల్లోనే సెంచరీ

పూర్తి చేసుకున్నాడు. అనంతరం అభిషేక్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (5), సంజూ శాంసన్ (18) స్వల్ప వ్యవధిలో ఔటయ్యారు. చివర్లో తిలక్ వర్మ (1), నమన్ ధీర్ (4) లాంఛనాన్ని పూర్తి చేశారు. దీంతో టీమిండియా కేవలం 13.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి 6 వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఈ విజయంతో సిరీస్‌ను భారత్ 3-0 చేజిక్కించుకోగా, మిగిలిన రెండు మ్యాచ్‌లు నామమాత్రం కానున్నాయి. అభిషేక్ శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.

# ఇలాంటి బ్యాటింగ్ ఎప్పుడూ చూడలేదన్న అయ్యర్.. వాళ్లను ఆపడం కష్టమన్న శాంట్నర్



న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20లో టీమిండియా చారిత్రక విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన ఓపెనర్లు అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీలపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఇరు జట్ల కెప్టెన్లు వారి విధ్వంసకర బ్యాటింగ్‌ను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ముఖ్యంగా భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, ప్రత్యర్థి సారథి మిచెల్ శాంట్నర్ ఆ ఇద్దరినీ ఆకాశానికెత్తేశారు.

ఈ అద్భుత ప్రదర్శనపై మ్యాచ్ అనంతరం శ్రేయస్ అయ్యర్ స్పందిస్తూ.. "నిజంగా అద్భుతం. వారిద్దరూ ఆడిన షాట్లు కళ్లకు చాలా ఇంపుగా అనిపించాయి. నేను, సంజు బ్యాటింగ్‌కు వెళ్లినప్పుడు బంతి సీమ్ అవుతోంది. వాళ్లిద్దరూ ఇలాంటి పిచ్‌పై అంత సులువుగా ఎలా ఆడగలిగారని ఆశ్చర్యపోయాను. ఇది నమ్మశక్యం కాని విషయం" అని అన్నాడు. అంతర్జాతీయ స్థాయిలో ఇలాంటి బ్యాటింగ్ చూడటం ఇదే మొదటిసారని, ఐదు ఓవర్లలోనే 100 పరుగులు చేయడం ఎప్పుడూ చూడలేదని అయ్యర్ కొనియాడాడు. వారి ప్రదర్శన అన్నింటికంటే అత్యుత్తమమని ప్రశంసించాడు. మరోవైపు, న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ కూడా భారత ఓపెనర్ల బ్యాటింగ్‌కు ఫిదా అయ్యాడు. "వాళ్లు అలా చెలరేగి ఆడుతుంటే ఆపడం చాలా కష్టం. వారి విధ్వంసకర బ్యాటింగ్‌ను గతంలో ఐపీఎల్‌లో చూశాం. ఇప్పుడు మా దేశంలో ప్రత్యక్షంగా చూశాం. పవర్‌ప్లేలో ఎలా బ్యాటింగ్ చేయాలో వాళ్లు నిరూపించారు" అని శాంట్నర్ వ్యాఖ్యానించారు. మంగళవారం వెల్లింగ్టన్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ (113), వైభవ్ సూర్యవంశీ (45) తొలి వికెట్‌కు 133 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. పవర్‌ప్లేలో రికార్డు స్థాయిలో 118 పరుగులు సాధించి భారత భారీ విజయంలో ప్రధాన భూమిక పోషించారు.

# సార్.. తమరు అద్భుతంగా ఆడారు: శిష్యుడి సెంచరీపై యువీ కామెంట్



తన శిష్యుడు అభిషేక్ శర్మ న్యూజిలాండ్‌పై రికార్డు శతకంతో చెలరేగిన వేళ, భారత మాజీ డాషింగ్ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ సోషల్ మీడియా వేదికగా ఆసక్తికరంగా స్పందించాడు. ఒకవైపు తన రికార్డును గుర్తుచేస్తూ సరదాగా ఆటపట్టిస్తూనే, మరోవైపు శిష్యుడి అద్భుత ప్రదర్శనను మనసారా ప్రశంసించాడు. ఈ గురుశిష్యుల మధ్య జరిగిన సంభాషణ ఇప్పుడు క్రీడాభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో అభిషేక్ శర్మ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 15 బంతుల్లో హాఫ్ సెంచరీ, 35 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి న్యూజిలాండ్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. మరో యువ కెరటం వైభవ్ సూర్యవంశీ (18 బంతుల్లో 45)తో కలిసి జట్టుకు అద్భుత ఆరంభాన్నిచ్చాడు. వీరిద్దరి ధాటికి భారత్ కేవలం 5 ఓవర్లలోనే 100 పరుగులు చేసి రికార్డు సృష్టించింది. ఈ అద్భుత ఇన్నింగ్స్ అనంతరం అభిషేక్ తనదైన శైలిలో 'మెడిటేషన్'తో సెలబ్రేట్ చేసుకున్నాడు. అభిషేక్ ఇన్నింగ్స్ అనంతరం సోషల్ మీడియా వేదికగా స్పందించిన యువరాజ్ సింగ్, తొలుత సరదాగా టీజ్ చేశాడు. "నువ్వు 12 బంతుల్లో 50 పరుగులు ఇంకా చేయలేదు!" అంటూ 2007 టీ20 ప్రపంచకప్‌లో

తన రికార్డును గుర్తు చేశాడు. అందుకు అభిషేక్ శర్మ స్పందిస్తూ... "అలాంటి ఫీట్లు (12 బంతుల్లో 50) చేయడం అంత సులభం కాదు.. ఇలాంటివి ఎప్పుడో కానీ సాధ్యం కావు... అన్ని వేళలా అలా ఆడాలంటే కష్టం" అని వినమ్రంగా చెప్పాడు. అయితే, వెంటనే మరో ట్వీట్‌లో యువీ తన శిష్యుడిపై ప్రశంసల వర్షం కురిపించాడు. "నేను 30-34 బంతుల్లో 100 పరుగులు చేయలేను. సార్, మీరు అద్భుతంగా ఆడారు! గొప్ప ఇన్నింగ్స్. సెంచరీ సాధించే క్రమంలో తమరు సింగిల్స్ కూడా తీశారు" అంటూ ఫన్నీ కామెంట్స్ చేశాడు. అంతేకాదు, యువీ ఇతర ఆటగాళ్లపైనా తన స్పందన తెలియజేశాడు. మరో ఎండ్‌లో వైభవ్ సూర్యవంశీ కూడా అదరగొట్టాడని కొనియాడాడు. సంజూ శాంసన్ జట్టు కోసం మూడో స్థానంలో ఆడటం గొప్ప విషయం అని అభినందించాడు. "200 లోపు స్కోరుకు ప్రత్యర్థిని కట్టడి చేసిన మన బౌలర్లకు అభినందనలు. అద్భుత సిరీస్ విజయం" అంటూ టీమిండియాపై ప్రశంసల జల్లు కురిపించాడు.



మాలవికా మోహనన్ పండుగ వేళ ధరించిన దుస్తుల్లో కాలాతీతమైన సాంప్రదాయ సొగసు వెల్లివిరిసింది

# అజ్ఞాతవాసి దెబ్బ.. మళ్లీ అలా ఎందుకు చేస్తారు?



ఒకసారి ఎదురైన చేదు అనుభవాన్ని అంత త్వరగా మర్చిపోవడం ఎవరికైనా కష్టమే. ముఖ్యంగా వందల కోట్ల బిజినెస్ జరిగే సినిమా విషయంలో పొరపాటు జరిగితే దాని ప్రభావం చాలా కాలం ఉంటుంది. దర్శకుడు త్రివిక్రమ్ కూడా గతంలో అలాంటి పరిస్థితినే ఎదుర్కొన్నారు. ఇప్పుడు వెంకటేష్‌తో తీసిన 'ఆదర్శ కుటుంబం'పై కాపీ ప్రచారం మొదలవడంతో ఎనిమిదేళ్ల క్రితం జరిగిన ఓ వివాదం మళ్లీ గుర్తుకొస్తోంది. అయితే అప్పట్లో ఎదురైన దెబ్బ తర్వాత త్రివిక్రమ్ మళ్లీ అదే తరహా రిస్క్ తీసుకుంటారా అనేది ఆలోచించాల్సిన విషయం. 2018లో పవన్ కళ్యాణ్‌తో త్రివిక్రమ్ తెరకెక్కించిన 'అజ్ఞాతవాసి' విడుదలకు ముందే కాపీ ఆరోపణలు ఎదుర్కొంది. ఫ్రెంచ్ సినిమా 'లార్గో వించ్' కథను పోలి ఉందంటూ అప్పట్లో పెద్ద వివాదమే నడిచింది. ఆ సినిమా రీమేక్ హక్కులు కలిగిన టీ సిరీస్‌తో కాపీరైట్ వ్యవహారం కూడా తెరపైకి వచ్చింది. చివరకు ఆ సమస్యను పరిష్కరించుకున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ భారీ అంచనాలతో విడుదలైన 'అజ్ఞాతవాసి' బాక్సాఫీస్ వద్ద తీవ్రంగా నిరాశపరిచింది. ఆ ఫ్లాప్ త్రివిక్రమ్‌ను ఆర్థికంగానూ ఇబ్బంది పెట్టింది. సినిమా నష్టాల కారణంగా తన రెమ్యునరేషన్ తిరిగిచ్చినట్లు స్వయంగా చెప్పారు. నిర్మాత, పవన్ కళ్యాణ్‌తో కలిసి డిస్ట్రిబ్యూటర్ల నష్టాలను భర్తీ చేసిన విషయాన్ని కూడా వెల్లడించారు. ఇటీవల మరోసారి ఆ రోజుల గురించి మాట్లాడుతూ జూబ్లీహిల్స్‌లో కట్టుకుంటున్న ఇంటిని అమ్మేయాలని కూడా అనుకున్నట్లు గుర్తుచేసుకున్నారు. అంత పెద్ద సినిమా ఫెయిలైతే పరిస్థితి ఎంతవరకు వెళ్తుందో త్రివిక్రమ్‌కు అప్పుడే అనుభవమైంది. ఇప్పుడు 'ఆదర్శ కుటుంబం' విషయంలోనూ తమిళ చిత్రం 'బ్లాస్ట్' పేరు వినిపిస్తోంది. అర్జున్ నటించిన ఆ సినిమాలో మాదిరిగానే వెంకటేష్ సినిమాలోనూ ఒక కుటుంబానికి నేరస్తుల నుంచి ప్రమాదం ఎదురవుతుందని కొందరు పోలుస్తున్నారు. దీనిపై త్రివిక్రమ్, వెంకటేష్ ఇప్పటివరకు ప్రత్యేకంగా స్పందించలేదు. కానీ హీరోయిన్ శ్రీనిధి శెట్టి మాత్రం క్లారిటీ ఇచ్చింది. తాను 'బ్లాస్ట్' చూశానని, ఆ సినిమాకు 'ఆదర్శ కుటుంబం'తో ఎలాంటి సంబంధం లేదని చెప్పింది.

పైగా ఈసారి త్రివిక్రమ్ పనిచేస్తున్నది కూడా 'అజ్ఞాతవాసి' నిర్మించిన హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌లోనే. నిర్మాత రాధాకృష్ణకు అప్పటి నష్టాల గురించి తెలుసు. అలాంటి అనుభవం ఉన్న దర్శకుడు, నిర్మాత మళ్లీ అదే తరహా వివాదానికి అవకాశం ఇచ్చే కథను ఎందుకు ఎంచుకుంటారనే అభిప్రాయం కూడా వినిపిస్తోంది. అయితే 'ఆదర్శ కుటుంబం' ట్రైలర్‌లో చూపించిన కొన్ని సన్నివేశాల ఆధారంగానే ప్రస్తుతం ఈ పోలికలు వస్తున్నాయి. ఏదేమైనా త్రివిక్రమ్ మళ్ళీ అలాంటి పరిస్థితికి. ఏమాత్రం చాన్స్ ఇవ్వరు అనేది కొందరు చెబుతున్న మాట. ఇక సినిమా రిలీజ్ తర్వాత కథ ఎలా ఉంటుందో చూడాలి.



బ్రౌన్ రంగు దుస్తుల్లో మోనోక్రోమ్ ఫ్యాషన్‌కు కొత్త మెరుగులు దిద్దిన అయేషా ఖాన్

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com